teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 25 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 28 జూన్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## ఈఏపీసెట్ 2025 కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

**మూడు విడతల్లో నిర్వహించబడునున్న కౌన్సెలింగ్**



హైదరాబాద్, జూన్ 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఈఏపీసెట్ 2025 కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను అధికారులు విడుదల చేశారు. ఈసారి కౌన్సెలింగ్‌ను మూడు విడతల్లో నిర్వహించనున్నారు. మొదటి విడతలో జూన్ 29 నుంచి జులై 7 వరకు అభ్యర్థులు స్లాట్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉంది. జులై 6 నుంచి 10వ తేదీ వరకు అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. జులై 14, 15 తేదీల్లో మాక్ సీట్ల కేటాయింపు ప్రక్రియ జరుగుతుంది. జులై 18వ తేదీలోపు మొదటి విడత సీట్ల కేటాయింపు ప్రక్రియను పూర్తిచేయనున్నారు. రెండో విడత కౌన్సెలింగ్ జులై 25 నుంచి ప్రారంభమవుతుంది. జులై 26న ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుంది. అదే రోజు, జులై 27న వెబ్ ఆప్షన్లు ఇచ్చే అవకాశం ఉంటుంది. జులై 30వ తేదీలోపు రెండో విడత సీట్ల కేటాయింపు ప్రక్రియను ముగిస్తారు. మూడో విడత తేదీలను అధికారులు త్వరలో వెల్లడించనున్నారు.

# దేశవ్యాప్తంగా వర్ష బీభత్సం

- హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్ జారీ
- నైరుతికి తోడైన అల్పపీడనం
- జూన్ 30 వరకు భారీ వర్షాలు కురిసే ఛాన్స్
- కోస్తాంధ్ర, రాయలసీమలోనూ హెవీ రెయిన్స్
- జూన్ 27 నుంచి 4 రోజుల పాటు వానలే వానలు
- కేరళలో రెడ్ అలర్ట్.. భారీ వర్షాలు, వరదలు
- కొండచరియలు విరిగిపడే ప్రమాదం
- ప్రజలకు పలు సూచనలు జారీ
- ఈ మేరకు భారత వాతావరణ శాఖ వెల్లడి

## తెలుగు రాష్ట్రాలను కమ్మేసిన మబ్బులు

తెలుగు రాష్ట్రాలను మబ్బులు కమ్మేశాయి. ఏపీ, తెలంగాణలో వర్షాలు కురుస్తున్నాయి. నైరుతికి అల్పపీడనం తోడైంది. అనేక ప్రాంతాల్లో వానలు పడుతున్నాయి. హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. జూన్ 30 వరకు భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని ప్రకటించారు. కోస్తాంధ్ర, రాయలసీమలోనూ హెవీ రెయిన్స్ అంటున్నారు.

02







## ఆర్అండ్‌బీలో ప్రమోషన్ల పండుగ వాతావరణం

ఒక్కరోజే 64 మంది డిప్యూటీ ఇంజనీర్లకు ప్రమోషన్లు

ఈ మేరకు ఎఫ్ఏసీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ

.. వివరాలు 2లో




## రాష్ట్రంలో గిగ్ వర్కర్లకు తీపి కబురు

గిగ్ వర్కర్లకు ప్రత్యేకంగా ఓ బోర్డు ఏర్పాటు

.. వివరాలు 2లో

## ఈనెల 29న తెలంగాణలో కేంద్ర మంత్రి అమిత్ షా పర్యటన

ప్రారంభించనున్న పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం

పర్యటన నేపథ్యంలో బీజేపీ బందోబస్త్ ఏర్పాట్లు

.. వివరాలు 2లో




# బిట్స్ పాఠశాలలో బుక్స్ దందా

**900 vs 6,400 తల్లిదండ్రులపై పెనుభారం**







- పుస్తకాల దందాపై జిల్లా విద్యాశాఖ నిర్లక్ష్యం
- పరకాల ఎంఈఓ నిర్లక్ష్యపు సమాధానాలు
- ఆధారాలతో ప్రచురించినా.. తనిఖీకి తీరిక లేదా..?
- అధికారులు మామూళ్ల మత్తులో ఉన్నారా..?
- విశ్వసనీయత కోల్పోతున్న విద్యాశాఖ
- జిల్లా కలెక్టర్ తక్షణ జోక్యం అవసరం

02

## రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

**మున్సిపల్ ఎన్నికలను ఎందుకు నిర్వహించట్లేదు..?**

**ఎన్నికల పిటిషన్ పై హైకోర్టు విచారణ**



హైదరాబాద్, జూన్ 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మున్సిపల్ ఎన్నికలను సకాలంలో ఎందుకు నిర్వహించట్లేదో కారణం తెలపాలని నోటీసుల్లో పేర్కొంది. తెలంగాణ

మిగతా 2 లో



## విమానయాన శాఖ కీలక నిర్ణయం

ఎయిర్‌పోర్టు నిర్మాణాల నిబంధనలపై దృష్టి

భవనాల ఎత్తు తగ్గింపుకు, కూల్చివేతకు నిర్ణయం




హైదరాబాద్, జూన్ 27 (తీన్మార్ న్యూస్): గుజరాత్‌లోని అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదం తర్వాత పౌర విమానయాన శాఖ కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దేశంలోని అన్ని ఎయిర్‌పోర్టు పరిసరాల్లో నిర్మాణాలకు సంబంధించిన నిబంధనలపై దృష్టి సారించింది. ఎయిరోడ్రోమ్ జోన్ల పరిధిలో నిబంధనలకు

మిగతా 2 లో

## ఉన్న ప్రాజెక్టులపై నిర్వహణ లేదు

02

కొత్త ప్రాజెక్టులకు ఆలోచన లేదు

'ఎక్స్'లో విమర్శించిన మాజీమంత్రి హరీశ్‌రావు

ఆటో కార్మికుల సమస్యలపై పోరాడుతాం



## మరోసారి రోడ్డెక్కడానికి సిద్ధమైన జూనియర్ డాక్టర్లు

మెడికల్ కాలేజీల్లో సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలి

ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేసిన జూడాల అసోసియేషన్



తెలంగాణ బ్యూరో, జూన్ 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో జూనియర్ డాక్టర్లు మరోసారి రోడ్డెక్కడానికి సిద్ధమయ్యారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (జూడా) ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. లేనట్లయితే జూన్ 30 నుండి రాష్ట్ర

మిగతా 2 లో



## ప్రతి అర్హుడికీ ఇండ్ల మంజూరుకు సర్కార్ కట్టుబడి ఉంది

అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటాం

రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క

.. వివరాలు 3లో

## దేశవ్యాప్తంగా కొనసాగుతున్న బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ

దశల వారీగా రాష్ట్రాలకు అధ్యక్షులను నియామకం

ఈ క్రమంలో మరో మూడు రాష్ట్రాల అధ్యక్షుల ఎన్నికకు ఎలక్షన్

02




## విడుదలైన పది అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు

పరీక్షలో 73.35 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత



హైదరాబాద్, జూన్ 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలను శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రభుత్వం విడుదల

మిగతా 2 లో




## హైదరాబాద్‌లో అందుబాటులోకి కీలక ఫ్లైఓవర్

ఈ క్రమంలో స్పందించిన మాజీ మంత్రి కేటీఆర్

నగరవాసులకు తప్పనున్న ట్రాఫిక్ కష్టాలు

# బిట్స్ "పాఠశాలలో" బుక్స్ దందా

## పుస్తకాల దందాపై జిల్లా విద్యాశాఖ నిర్లక్ష్యం




పరకాల, జూన్ 28 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా, పరకాల పట్టణ కేంద్రంలోని బిట్స్ ప్రైవేట్ పాఠశాలలో విద్యా చట్టాలకు విరుద్ధంగా జరుగుతున్న పుస్తకాల విక్రయాలపై విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం విస్మయం కలిగిస్తోంది. పాఠశాల ఆవరణలోనే "రమేష్ బుక్స్ అండ్ జనరల్ స్టోర్స్" పేరుతో అక్రమంగా పుస్తక దుకాణం నడుస్తున్నా.. జూన్ 21న "తీన్మార్ దినపత్రికలో" కథనం ప్రచురితమై వారం రోజులు గడుస్తున్నా అధికారులు కనీసం స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. మామూళ్ల మత్తులో విద్యా చట్టాలను తాకట్టు పెడుతున్నారా అనే ప్రశ్నలు తల్లిదండ్రుల నుండి బలంగా వినిపిస్తున్నాయి.

**ఎంఈఓ నిర్లక్ష్యపు సమాధానాలు**

జూన్ 21న వెలువడిన కథనంపై పరకాల మండల విద్యా అధికారి (MEO)ని వివరణ కోరగా, తాను ఫోన్‌లో పాఠశాల వారితో మాట్లాడానని, స్కూల్‌కీ, బుక్స్ స్టాల్‌కీ సంబంధం లేదని, బుక్స్ స్టాల్ పాఠశాల ఆవరణలో లేదని పాఠశాల వారు ఇదే సమాధానం చెప్పారని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. అంతేకాదు, మీటింగ్‌లలో బిజీగా ఉన్నానని, తనిఖీ చేయడానికి సమయం పడుతుందని చెప్పడం అధికారుల చిత్తశుద్ధిని ప్రశ్నిస్తోంది. కొద్ది రోజుల తర్వాత పత్రిక ప్రతినిధి పరకాల MEO కార్యాలయానికి వెళ్లి వివరణ కోరితే, సిబ్బంది తమకేమీ తెలియదని, మేడంకే అంతా తెలుసని చేతులు దులుపుకున్నారు. MEO ఎప్పుడు కార్యాలయంలో ఉంటారో, ఎప్పుడు వస్తారో ఎవరికీ తెలియదని సిబ్బంది అనడం, పత్రిక ప్రతినిధి ఎంఈఓ కాల్ చేస్తే కట్ చేయడం, వివరణ ఇవ్వకపోవడం వంటివి తీవ్ర అనుమానాలకు దారితీస్తున్నాయి. జిల్లా విద్యాధికారి (DEO)కి ఈ అక్రమాలపై సమాచారం అందించినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేకపోవడం విద్యాశాఖలో నెలకొన్న నిర్లక్ష్యానికి నిదర్శనం.

**ఒకే తరగతి బుక్స్ కి ఓ పాఠశాలలో 900రూ. ఈ పాఠశాలలో 6400రూ**

**తల్లిదండ్రులపై పెనుభారం, అన్యాయపు దోపిడీ**

పరకాల పట్టణ కేంద్రంలో అనేక పుస్తక విక్రయశాలలు అందుబాటులో ఉన్నప్పటికీ, బిట్స్ ప్రైవేట్ పాఠశాల తమ ఆవరణలోనే అక్రమంగా బుక్స్ స్టాల్‌ను ఏర్పాటు చేసి, అధిక ధరలకు పుస్తకాలను విక్రయించడం తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతోంది. వేరే ఒక ప్రైవేట్ పాఠశాలలో ఒక తరగతి విద్యార్థి మొత్తం పుస్తకాలు ₹900 లోపు ఉంటే, ఇదే బిట్స్ పాఠశాలలో అదే స్థాయి తరగతి పిల్లలకు ₹6,400 పైచిలుకు అవుతోందని తల్లిదండ్రులు వాపోతున్నారు. చట్టాలను బేఖాతరు చేస్తూ ప్రైవేట్ పాఠశాలలు సాగిస్తున్న ఈ పాఠశాల ఆగడాలను అరికట్టాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం, వారికి మద్దతు ఇస్తున్నారా అనే అనుమానాలకు ఆజ్యం పోస్తోంది. కథనం వెలువడి వారం రోజులు అవుతున్నా, అధికారులు కనీసం కన్నెత్తి చూడకపోవడం, తనిఖీ చేయడానికి కూడా తీరిక లేదని చెప్పడం, వారి బాధ్యతలను మరిచారా లేక ఆమ్యామ్యాలకు అలవాటు పడ్డారా అనే ప్రశ్నలను లేవనెత్తుతోంది. వీరు ప్రభుత్వ అధికారులేనా, లేక ప్రైవేట్ వ్యాపారులకు, ప్రైవేట్ యాజమాన్యాలకు మద్దతుదారులా అని ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. విద్యార్థుల భవిష్యత్తు మరియు విద్యా వ్యవస్థ యొక్క పారదర్శకతను కాపాడాల్సిన బాధ్యతను అధికారులు విస్మరించడం సమాజానికి చేటు.

**జిల్లా కలెక్టర్ తక్షణ జోక్యం అవసరం**

ఈ అక్రమ పుస్తక విక్రయాలపై "తీన్మార్ దినపత్రిక" నిఘా టీమ్ సేకరించిన ఆధారాలను పరిశీలించినా.. అధికారులు చర్యలు తీసుకోకపోవడం అత్యంత దారుణం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా విద్యా శాఖాధికారి తక్షణమే స్పందించి, నిబంధనల మేరకు బిట్స్ పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, దోషులపై విచారణ జరిపి శిక్షించాలని ప్రజలు బలంగా డిమాండ్ చేస్తున్నారు. అక్రమాలకు పాల్పడుతున్న ఇలాంటి ప్రైవేట్ పాఠశాలలపై ఉక్కుపాదం మోపడం ద్వారానే విద్యా వ్యవస్థలో విశ్వసనీయతను పెంచడం సాధ్యమవుతుంది.




## ఉన్న ప్రాజెక్టులపై నిర్వహణ లేదు



హైదరాబాద్, జూన్ 27 (తీన్మార్ న్యూస్): ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ లేక, కొత్త ప్రాజెక్టుల ఆలోచన లేక తెలంగాణ సాగునీటి రంగాన్ని కాంగ్రెస్ సంక్షోభంలోకి నెడుతున్నదని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు 'ఎక్స్'లో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. ప్రతిపాదిత ప్రాజెక్టుల నిర్మాణ పనులు ముందుకు పోక, ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ లేక, కొత్త ప్రాజెక్టుల ఆలోచన రాక సాగునీటి రంగం గందరగోళంలో పడిందని తెలిపారు. నీటి రంగానికి అత్యంత ప్రాధాన్యమిచ్చి, సాగును బాగు చేసిన ఘనత కేసీఆర్‌ది అయితే, ప్రాజెక్టులను పడావు పెట్టి, నిర్వహణ గాలికి వదిలి ఏపీకి నీళ్లు వదులుతున్న ఘనత రేవంత్‌రెడ్డిది అని ఆరోపించారు. ఏడాదిన్నర పాలనలో జరిగిన ప్రాజెక్టుల ప్రమాదాలు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనాలు అని పేర్కొన్నారు. ఖమ్మం పెద్దవాగు కొట్టుకుపోయిందని నల్లగొండ సుంకిశాల కుప్ప కూలిందని పాలమూరు వట్టెం పంప్ హౌజ్ జలమయమైందని నల్గొండలో ఎస్ఎల్‌బీసీ కుప్ప కూలిందని జోగులాంబ గద్వాల్‌లో జూరాల ప్రాజెక్టు గేట్ల రోప్స్ తెగిపోయాయని సంగారెడ్డి మంజీర డ్యాం అప్రాన్ వరద దాటికి కొట్టుకుపోగా, పియ్యర్స్‌లలో పగుళ్లు వచ్చాయని పేర్కొన్నారు. పాలనలో వైఫల్యం, కాంగ్రెస్ చేతగాని తనం వల్లే ఇన్ని ప్రమాదాలు జరిగాయని తెలిపారు.

ఇవేవీ ఎన్డీఎస్ఏకు కనిపించవు, వినిపించవని ఆరోపించారు. మేడిగడ్డ కుంగిన వెంటనే ఎన్డీఎస్ఏకు లేఖ రాసిన కిషన్‌రెడ్డి కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న ప్రాజెక్టుల ప్రమాదాలు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరంపై ఏడుస్తూ కాలం వెల్లదీయడం తప్ప, ఏడాదిన్నరగా సీఎం రేవంత్ రెడ్డి చేసిందేంటని నిలదీశారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే కొత్తగా ఆరు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందిస్తామని చెప్పి, ఆరు వేల ఎకరాలకు కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. బనకచర్ల ద్వారా ఏపీ తరలించే కుట్ర జరుగుతున్నదని ఏపీకి కేంద్రం నిధులు తరలివెళ్తున్నాయని నోటిఫికేషన్ల కోసం విద్యార్థులు రోడ్లెక్కే పరిస్థితి దాపురించిందని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా కళ్లు తెరవాలని మేడిగడ్డపై దుష్ప్రచారం ఆపేసి, ప్రాజెక్టుల నిర్వహణపై దృష్టి పెట్టాలని సూచించారు.

**ఆటో కార్మికుల సమస్యలపై పోరాడుతాం**

ఆటో కార్మికుల సమస్యలపై బీఆర్ఎస్ పోరాడుతుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు. శుక్రవారం హరీశ్‌రావును పటాన్‌చెరువు ఆటో డ్రైవర్ల సంఘం ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో కార్మికుల జీవితం దయనీయంగా మారిందని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి తమను మోసం చేసిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను బీఆర్ఎస్ ముందుండి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హరీశ్‌రావు స్పందించారు. ఆటోలు నడవక, బ్యాంకుల కిస్తీలు చెల్లించలేక ఆర్థికంగా కుదేలవుతున్నారని అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆటో కార్మికులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సాయం చేయాలన్నారు. రెండేళ్లుగా ఒక్కో కార్మికుడికి బాకీ పడ్డ రూ.24 వేలను వెంటనే చెల్లించాలన్నారు.

## హైదరాబాద్ లో అందుబాటులోకి కీలక ఫ్లైఓవర్

హైదరాబాద్, జూన్ 27 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ వాసులను ట్రాఫిక్ కష్టాల నుంచి గట్టెక్కించేందుకు మరో కీలక ఫ్లైఓవర్ నేడు అందుబాటులోకి రానుంది. గచ్చిబౌలి- కొండాపూర్ మల్టీ లెవెల్ ఫ్లైఓవర్ శనివారం నుంచి వాహనదారులకు అందుబాటులోకి రానున్న క్రమంలో బీఆర్ఎస్ మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. స్ట్రాటజిక్ రోడ్ డెవలప్మెంట్ ప్రొగ్రామ్ లో భాగంగా మరో కీలక ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తుండటం గర్వంగా, సంతోషంగా ఉందన్నారు.

తాము అధికారంలో ఉన్నపుడు హైదరాబాద్ ప్రజలను ట్రాఫిక్ కష్టాల నుంచి బయట పడేయటానికి 42 ఫ్లైఓవర్స్ నిర్మించతలపెట్టి, పదేళ్ళలో అందులో 36 ఫ్లైఓవర్స్ ను బీఆర్ఎస్ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని గుర్తు చేశారు. మరో 6 ప్రాజెక్టులు 2024 కల్లా పూర్తి కావాల్సింది అన్నారు. హైదరాబాద్ పౌరుల తరపున కేసీఆర్ కు తాను కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన ప్రాజెక్టులో వారి పాలనాకాలం పూర్తయ్యేలోపు అయినా పూర్తి చేయాలని కోరుకుంటున్నాను అంటూ ఎద్దేవా చేశారు. ఈమేరకు కేటీఆర్ తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. కాగా గచ్చిబౌలి-కొండాపూర్ మల్టీ లెవెల్ ఫ్లైఓవర్ ను రేపు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ ఫ్లైఓవర్ కు దివంగత కాంగ్రెస్ నేత పి. జనార్ధన్ రెడ్డి పేరు మీదుగా PJR ఫ్లైఓవర్ గా నామకరణం చేయనున్నారు.

## దేశవ్యాప్తంగా కొనసాగుతున్న బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ



న్యూ ఢిల్లీ, జూన్ 27 (తీన్మార్ న్యూస్): దేశవ్యాప్తంగా బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. దశల వారీగా ఆయా రాష్ట్రాలకు అధ్యక్షులను నియమిస్తోంది. ఈ క్రమంలో తాజాగా మరో మూడు రాష్ట్రాల అధ్యక్షుల ఎన్నిక కోసం ఎలక్షన్ ఆఫీసర్స్ ను నియమించారు. ఈ మేరకు ఎలక్షన్ ఆఫీసర్స్ నియామక ప్రకటనను శుక్రవారం బీజేపీ జాతీయ రిటర్నింగ్ ఆఫీసర్ డా.కె లక్ష్మణ్ జారీ చేశారు. మహారాష్ట్ర స్టేట్ ఎలక్షన్ ఆఫీసర్ గా కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, ఉత్తరాఖండ్ స్టేట్ ఎలక్షన్ ఆఫీసర్ గా కేంద్ర మంత్రి హర్ష మల్హోత్రా, వెస్ట్ బెంగాల్ ఎలక్షన్ ఆఫీసర్ గా ఎంపి రవి శంకర్ ప్రసాద్ ను నియమించారు. ఆయా రాష్ట్రాలల్లో కొత్త అధ్యక్షుల ఎంపిక, నేషనల్ కౌన్సిల్ మెంబర్ల ఎంపిక ప్రక్రియను ఈ ముగ్గురు నేతలు చేపట్టనున్నారు. అయితే ఇప్పటి వరకు 14 రాష్ట్రాలకు అధ్యక్షుల ఎంపిక పూర్తయిపోయింది. మిగిలిన రాష్ట్రాలకు అధ్యక్షుల ఎంపిక ప్రక్రియపై బీజేపీ దృష్టి సారించింది. తెలంగాణ అధ్యక్షుడి ఎంపికపై సస్పెన్స్ కొనసాగుతోంది. తెలంగాణ అధ్యక్ష పదవి రేస్ లో పలువురు ముఖ్య నేతల పేర్లు వినిపిస్తున్నాయి. ఈటల రాజేందర్, బండి సంజయ్, డీకే అరుణ, రఘునందన్ రావు, ధర్మపురి అర్వింద్, రామచంద్రరావుతో పాటు పలువురు సీనియర్ నేతలు ప్రెసిడెంట్ రేస్ లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అధ్యక్షుడి ఎన్నిక కోసం క్యాడర్ సైతం ఆసక్తితో ఎదురు చూస్తోంది. కొత్త అధ్యక్షుడి ఖరారు అయితే పార్టీ కొత్త ఆలోచనతో రాబోయే ఎన్నికలే లక్ష్యంగా దూసుకుపోయే అవకాశాలు ఉన్నాయని కమలం పార్టీ క్యాంప్ లో చర్చ జరుగుతోంది. ఈ విషయంలో అధిష్టానం త్వరగా నిర్ణయం తీసుకోవాలనే టాక్ సైతం ఆ పార్టీ శ్రేణుల్లో వినిపిస్తోంది.

## దేశవ్యాప్తంగా వర్ష బీభత్సం





తెలంగాణ బ్యూరో, జూన్ 27 (తీన్మార్ న్యూస్): తెలుగు రాష్ట్రాలను మబ్బులు కమ్మేశాయి. ఏపీ, తెలంగాణలో వర్షాలు కురుస్తున్నాయి. నైరుతికి అల్పపీడనం తోడైంది. అనేక ప్రాంతాల్లో వానలు పడుతున్నాయి. హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. జూన్ 30 వరకు భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని ప్రకటించారు. కోస్తాంధ్ర, రాయలసీమలోనూ హెవీ రెయిన్స్ అంటున్నారు. జూన్ 27 నుంచి 4 రోజుల పాటు వానలే వానలు అని వాతావరణ శాఖ చెబుతోంది. రెండు రాష్ట్రాల్లో గంటకు 40 నుంచి 60 కి.మీ వేగంతో బలమైన గాలులు వీస్తాయని వెల్లడించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక అంతటా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. తమిళనాడులో జూన్ 27, 28న భారీ వర్షాలు పడుతాయనేది వెదర్ రిపోర్ట్. భారతదేశంలో రుతుపవనాలు ఊపందుకున్నాయి. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. గుజరాత్, కర్ణాటక, కేరళతో పాటు ఇతర రాష్ట్రాల్లో వచ్చే వారం రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని అంచనా.

**కేరళలో రెడ్ అలర్ట్**

కేరళలో రుతుపవనాలు బలంగా కొనసాగుతున్నాయి. వయనాడ్, మలప్పురం, ఇడుక్కి జిల్లాల్లో రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఏడు జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ అమలులో ఉంది. ఎర్నాకులం, ఇడుక్కి, త్రిస్సూర్‌లో వర్షాల వల్ల వరదలు వచ్చాయి. త్రిస్సూర్‌లోని లోయర్ షోలయార్‌లో 218 మి.మీ. వర్షపాతం నమోదైంది. జూన్ 27 వరకు కాసరగోడ్, కన్నూర్‌తో సహా తీరప్రాంతాల్లో 3.1-3.3 మీటర్ల ఎత్తు గల అలలు రావచ్చని హెచ్చరిక జారీ చేయబడింది.

**గుజరాత్‌లో భారీ వర్ష హెచ్చరిక**

గుజరాత్‌లో జూన్ 27 నుండి జూలై 3 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని %×వీణ% తెలిపింది. గుజరాత్‌లోని 144 మండలాల్లో ఇప్పటికే వర్షాలు పడుతున్నాయి. జూనాగఢ్‌లోని మలియా హటినాలో 135 మి.మీ. వర్షపాతం కురిసింది.

**కర్ణాటకలో ఆరెంజ్ అలర్ట్**

కర్ణాటకలో జూన్ 28 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కర్ణాటక రాష్ట్ర సహజ విపత్తుల నిర్వహణ కేంద్రం తెలిపింది. కొన్ని జిల్లాల్లో రెడ్ అలర్ట్ జారీ చేశారు. బెంగళూరులో మోస్తరు వర్షాలు పడతాయని తెలిపింది. గంటకు 50-60 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. హాసన్ జిల్లాలో కొండచరియలు విరిగిపడి జాతీయ రహదారి 75 పై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. రుతుపవనాల కారణంగా దేశవ్యాప్తంగా వాతావరణం మారింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వాతావరణ హెచ్చరికలను పాటించాలి. సురక్షిత ప్రాంతాల్లో ఉండటం అన్నిటికంటే ముఖ్యం.

## యశోద ఆసుపత్రిలో చేరిన ఎంపీ రఘునందన్ రావు

### ఆర్థోపెటిక్ వార్డులో చికిత్స తీసుకుంటున్నట్లు సమాచారం



హైదరాబాద్, జూన్ 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణ బీజేపీ కీలక నేత, మెదక్ ఎంపీ రఘునందన్ రావు శుక్రవారం సాయంత్రం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చేరారు. ఆర్థోపెటిక్ వార్డులో చికిత్స తీసుకుంటున్నట్లు సమాచారం. దీంతో ఫోన్ ట్యాపింగ్ కేసులో రఘునందన్ రావు స్టేట్‌మెంట్ తీసుకునేందుకు ఏసీపీ ఆసుపత్రికి రానున్నారు. కాగా, గురువారమే ఎంపీ రఘునందన్‌రావుకు భద్రత పెంచాలని తెలంగాణ పోలీసు శాఖ నిర్ణయించింది. ఇటీవలే రఘునందన్‌రావుకు మావోయిస్టుల నుంచి బెదిరింపు కాల్ వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన పోలీసు శాఖ మెదక్ ఎంపీకి భద్రత అవసరమని నిర్ధారణకు వచ్చింది. ఇకపై రఘునందన్‌రావు పర్యటనలో ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈమేరకు మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ముగ్గురు ఎస్పీలకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఇదిలా ఉంటే రఘునందన్ రావు ఆసుపత్రిలో చేరాడనే విషయం తెలిసిన బీజేపీ శ్రేణులు ఆందోళన చెందుతున్నారు.

## ఆర్అండ్‌బీలో ప్రమోషన్ల పండుగ వాతావరణం

హైదరాబాద్, జూన్ 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ (ఆర్అండ్‌బీ)లో ప్రమోషన్ల పండుగ వాతావరణం నెలకొంది. ఒక్కరోజే 64 మంది డిప్యూటీ ఇంజనీర్లకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా ప్రమోషన్లతో పాటు పోస్టింగ్స్ ఇచ్చారు. ఈ మేరకు ఎఫ్ఏసీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అహ్మద్ నదీమ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్అండ్‌బీ బలోపేతంపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టి సారించారు. మంత్రి ఆదేశాలతోనే ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ప్రమోషన్లు పొందిన అధికారులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రంలో గిగ్ వర్కర్లకు తీపి కబురు

హైదరాబాద్, జూన్ 27 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిగ్ వర్కర్లకు కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి తీపి కబురు చెప్పారు. త్వరలోనే గిగ్ వర్కర్లకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఓ బోర్డును ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేస్తోందని అన్నారు. ఎన్నికల ముందు వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కొత్త చట్టం తేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాల్లో ఇప్పటికే గిగ్ వర్కర్లకు ప్రత్యేకంగా ఓ చట్టాన్ని రూపొందించారని గుర్తు చేశారు. త్వరలో తెలంగాణలో కూడా అదే చేయబోతున్నాయని స్పష్టం చేశారు. గిగ్ వర్కర్ల హక్కుల అమలు కోసం ఇప్పటి వరకు 66 సలహాలు, సూచనలు వచ్చాయని తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వం తొలి అడుగు వేయబోతోందని గిగ్ వర్కర్లకు సంబంధించి కొత్త చట్టాన్ని కేబినెట్ ముందుకు తీసుకురాబోతున్నామని అన్నారు. మంత్రివర్గంలో ఆమోదం పొందాక అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెడతామని అన్నారు. దీంతో తెలంగాణ వ్యాప్తంగా కొత్త చట్టంతో మొత్తం 4.5 లక్షల మంది గిగ్ వర్కర్లు లబ్ధి పొందుతారని పేర్కొన్నారు. కొత్త యాక్ట్‌లో భాగంగా 2 శాతం సెస్ వినియోగదారులు లేదా కంపెనీ యాజమాన్యం భరించాలనే ప్రతిపాదనను బిల్లును పొందుపరుస్తామని మంత్రి వివేక్ అన్నారు.

## ఈనెల 29న తెలంగాణలో కేంద్ర మంత్రి అమిత్ షా పర్యటన

తెలంగాణ బ్యూరో, జూన్ 27 (తీన్మార్ న్యూస్): కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈనెల 29న నిజామాబాద్ లో పర్యటించనున్నారు. 29న మధ్యాహ్నం ఒంటింటకు బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుని అక్కడి నుంచి నిజామాబాద్ వెళ్తారు. అక్కడ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. అలాగే పార్టీ సీనియర్ నేత, దివంగత ధర్మపురి శ్రీనివాస్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించనున్నారు. అమిత్ షా పర్యటన నేపథ్యంలో బీజేపీ బందోబస్తు ఏర్పాట్లు చేసింది.

## రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు


మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో ఈ ఏడాది జనవరి 26 తో మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ విషయంలో దాఖలైన పిటిషన్ పై శుక్రవారం తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ జాప్యంపై కారణాలు తెలపాలని ప్రభుత్వానికి నోటీసులు ఇస్తూ తదుపరి విచారణ వచ్చే నెల 11వ తేదీకి వాయిదా వేసింది.

**పంచాయతీ ఎన్నికలకు డెడ్ లైన్:**

మరో వైపు మూడు నెలల్లోగా పంచాయతీ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు మొన్న ఆదేశించిన సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 30 కల్లా ఫలితాలు వెల్లడించాలని డెడ్ లైన్ సైతం విధించింది. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ విషయంలో ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టగా ఇంతలో మున్సిపల్ ఎన్నికల విషయంలో నోటీసులు రావడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది. దీంతో తాజా పరిణామాలు రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్నాయి.

## మరోసారి రోడ్డెక్కడానికి సిద్ధమైన జూనియర్ డాక్టర్లు



మొదటి పేజీ తరువాయి

వ్యాప్తంగా ఉన్న అన్ని కాలేజీలలో ధర్నాలు చేస్తామని ప్రకటించారు. స్టైఫండ్ అంశంతో పాటు, అధ్యాపకుల రిక్రూట్మెంట్, ఇతర సౌకర్యాలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవలే జూడాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేశారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ వారితో చర్చలు జరిపి శాంతింపజేశారు. తాజాగా మరోసారి జూడాలు ధర్నాలకు సిద్ధమవడంతో ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

## విమానయాన శాఖ కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

విరుద్ధంగా ఉన్న భవనాల ఎత్తు తగ్గించేందుకు లేదా కూల్చి వేసేందుకు నిర్ణయించింది. ఈ మేరకు ఎయిర్ క్రాఫ్ట్ (డిమోలిషన్ ఆఫ్ అబ్‌స్ట్రక్షన్) రూల్స్ 2025 పేరిట ముసాయిదా నిబంధనలను విడుదల చేసింది. ఈ నేపథ్యంలోనే తాజాగా హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్ట్ పరిసర భవనాలపై అధికారులు దృష్టి సారించారు. బేగంపేట పరిసర ప్రాంతాల్లో బహుళ అంతస్తుల భవనాలు కూల్చివేతకు ఆదేశించారు. ఈ ఆదేశాలపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నపళంగా భవనాలు కూల్చివేసి స్థానికంగా ఖాళీ చేయిస్తే తాము ఎక్కడి వెళ్లాలి చేయాలి అని అధికారులను నిలదీస్తున్నట్లు సమాచారం.

## విడుదలైన పది అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు

మొదటి పేజీ తరువాయి

చేసింది. ఈ పరీక్షలో 73.35 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అంతేగాకుండా బాలికలు పైచేయి సాధించారని అధికారులు వెల్లడించారు. ఫలితాలను %షష.ఎంష్.వశ్రీఖఅస్త్రుఋఖ.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. కాగా, తెలంగాణలో గత విద్యా సంవత్సరం (2024-25) వరకు గ్రేడింగ్ సిస్టమ్ ఉండేది. మార్కులు ప్రకటించకుండా గ్రేడింగ్ ఇచ్చే విధానం ఇన్ని రోజులు కొనసాగింది. ఈసారి గ్రేడింగ్ విధానం తీసేసి ఒకప్పటిలా మార్కుల విధానం ప్రవేశ పెట్టింది. 2024-25 అకడమిక్ ఇయర్ నుంచి ఇది అమల్లోకి వస్తోంది. నెక్స్ట్ ఇయర్ నుంచి మాత్రం 100 శాతం ఎక్స్‌టెర్నల్ విధానమే ఉండనుంది. ఈ అంశంపై అకడమిక్ ఇయర్ ప్రారంభంలో మరింత స్పష్టత రానుంది.

# ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు తయారు చేస్తాం

## రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు





జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూన్ 27 (తీన్మార్ న్యూస్): ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం కాటారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీని ప్రారంభించి, సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల ప్రాథమిక పాఠశాలలకు సిఎస్ఆర్ నిధుల ద్వారా విద్యార్థుల కోసం 600 డ్యూయల్ డెస్క్ బెంచీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలకు కావలసిన అవసరాలు గురించి మంత్రి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా తయారు చేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా రెండు జతల బట్టలు, పుస్తకాలు, అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచేందుకు మొట్టమొదటి సారిగా కాటారం మండలం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను, ఉపాధ్యాయులను సంక్రాంతి, దసరా సెలవుల్లో హైదరాబాద్, ఢిల్లీ లాంటి నగరాలకు తీసుకువెళ్ళే కార్యక్రమం చేపడతామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలను తలదన్నేలా విద్యార్థులు విద్యను అభ్యసించాలని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క విద్యార్థి ఇంగ్లీషులో మాట్లాడాలని చక్కగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. జిల్లా, మండల స్థాయి విద్యా శాఖ అధికారులు ప్రతి పాఠశాలను పరిశీలించాలని ఆదేశించారు. పాఠశాలలకు కావలసిన సౌకర్యాలు, అవసరాలు గురించి తెలుసుకొని నివేదికలు అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అధునాతంగా తీర్చి దిద్దడానికి సహకరించాలని ఆదేశించారు. కాటారాం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల అధ్యాపకులు కోరిన విధంగా ప్రహరీ గోడ పునర్నిర్మాణం, సైన్స్ ల్యాబ్ కెమికల్స్ ను అందిస్తామని అన్నారు. లైబ్రరీ లో పుస్తకాలు, బెంచీలు, కంప్యూటర్ లను సమకురుస్తామని మంత్రి తెలిపారు. హై స్కూల్ లలో కూడా డ్యూయల్ డెస్క్ బెంచీలు అందించడానికి విద్యాశాఖ అధికారులు నివేదిక ఇవ్వాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామిణ్ లో ముందంజలో ఉండాలి



మహబూబాబాద్ జిల్లా, జూన్ 27 (తీన్మార్ న్యూస్): శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని ఐ.డి.ఓ.సి ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థలు, రెవెన్యూ ఆదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మ చారీ, సంబంధిత అధికారులతో కలిసి స్వచ్ఛ భారత్ స్వచ్ఛ సర్వేక్షణ్ పై సమీక్ష నిర్వహించారు.ప్రతీ గ్రామంలో చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్య కార్మికుల పనితీరు బాగుండాలన్నారు. ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండకుండా సరైన పారిశుధ్య నిర్వహణకు ప్రతీ గ్రామానికి ఇంకుడు గుంతలను నిర్మించాలన్నారు. ఎస్.ఎస్.జి(జి) పారామీటర్స్ అన్నీ సరిగా ఉండేలని ప్రతి పౌరుని ద్వారా SBM (G) SSG-2025 మొబైల్ యాప్ ద్వారా సిటిజన్ ఫీడబాక్ ఇచ్చేలా కృషి చేసి జిల్లా ప్రతిష్టని నిలపాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్ కి సంబందించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలను సీజనల్ వ్యాధులపై అప్రమత్తం చేసి నాణ్యమైన వైద్యాన్ని అందించాలన్నారు. వివిధ రకాల పెన్షన్లకు సంబంధించి ఎం.పి.డి.ఓ లు, పంచాయతీ సెక్రెటరీ ల లాగిన్ లలో ఉన్న వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మండలాల వారీగా గ్రామపంచాయతీ ల్లో అధికారులు మార్క్ అవుట్ ఇచ్చి పనులు ప్రారబించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లాల్లో నిర్మాణం పూర్తి అయిన రెండు పడక గదుల ఇండ్లను నిరుపేదలకు ఇచ్చేదుకు ఎవరైతే ప్రజాపాలన ద్వారా ఇళ్ల స్థలాలు లేవని దరఖాస్తు చేసుకొని యున్నారో అట్టి దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, ఎం.పి.డి.ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అర్హుడికీ ఇండ్ల మంజూరుకు సర్కార్ కట్టుబడి ఉంది



ములుగు, జూన్ 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి అర్హుడికీ ఇండ్లు మంజూరు చేయాలని కట్టుబడి ఉన్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ములుగు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటామని ఆమె స్పష్టం చేశారు. శుక్రవారం ములుగు మండల కేంద్రం నుండి జీవింతరావుపల్లి గ్రామం మీదుగా గణేష్‌పల్లి వరకు రూ. 3.50 కోట్ల వ్యయంతో చేపట్టిన రోడ్డు విస్తరణ, డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తొలి దశలో ప్రతి నియోజకవర్గానికి 5,000 ఇండ్లు కేటాయించింది అని, ములుగు నియోజకవర్గానికి నేను మంత్రి హోదాలో అదనంగా మరో 1,000 ఇండ్లను కేటాయించనున్నాను అని, అర్హులందరికీ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి చర్యల్లో భాగంగా దశలవారీగా రోడ్ల విస్తరణ, ప్రతి గ్రామానికి రహదారులు వేసే కార్యక్రమం జరుగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ములుగు నియోజకవర్గంలోని అభివృద్ధి లేకున్న ప్రాంతాలను గుర్తించి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ములుగును మున్సిపాలిటీగా, మల్లంపల్లిని జేడి మల్లంపల్లి పేరుతో మండలంగా ఏర్పాటు చేశాం అని,ములుగును పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నాం అని, ఇది ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకే నిదర్శనం అని మంత్రి సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాలను కొనసాగిస్తాం

### వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### రహదారులు మెరుగుతో రాకపోకలలో సౌలభ్యం

### రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క



ములుగు జిల్లా, జూన్ 27 (తీన్మార్ న్యూస్): ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పేదల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిరంతరంగా కొనసాగిస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం మంగపేట మండలంలోని బ్రాహ్మణ పల్లి , ఎకె మల్లారామ్ గ్రామమాల్లో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నిర్మాణ పనులను, ఎకె మల్లారామ్ గ్రామంలో S.G. కాలనీ లో అంతర్గత అంతర్గత రహదారుల

(CC రోడ్లు) నిర్మాణం, అకినేపల్లీ మల్లారం మల్లారం 15.00 లక్షలు, సి/ఓ అకినెపల్లి మల్లారాంలో KM 4/5 వద్ద తక్కువ స్థాయి కారణ మార్గం రూ.242.00 లక్షలు, S/R నుండి R/F R&B రోడ్. అకినెపల్లి మల్లారామ్ KM 2/0 నుండి 4/0 వరకు రూ.200 లక్షల నిధులతో రోడు నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి షబరిష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్

రవి చందర్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం వికాస్ అగ్రి ఫౌండేషన్, నాసి రెడ్డి సాంబశివ రెడ్డి సౌజన్యంతో ఎకె మల్లారామ్, ధోమ్మెడా, కేశవపూర్, చిన్తకుంట గ్రామాల ఎస్ టి రైతులకు 500 ఎకరాలు BPT5204 , MTU 1010 విధానాలను మంత్రి సీతక్క, ఎం పి బలరాం నాయక్ తో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ

ఈ రహదారుల పనులు పూర్తయిన తర్వాత ప్రయాణికులకు రాకపోకలలో సౌలభ్యత కలుగుతుందనీ, ములుగు జిల్లాలో అభివృద్ధి మరింత వేగంగా జరగనుందన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఏకే మల్లారం అంటే నాకెంతో అభిమానం అని, జిల్లాలో మొహమ్మద్ గౌస్ పల్లి నుండి మొదలుపెడితే ఏకే మల్లారం వరకు అభివృద్ధి పనులు ప్రారంభిస్తూనే ఉన్నామని, పి హెచ్ సి సబ్ సెంటర్ ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పిస్తామని, ఈ గ్రామాలలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రభావితం ఉన్నందున వైద్యులు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని వారికి సంబంధించిన మందులను ఎక్కువ శాతం అందుబాటులో ప్రైమరీ హాస్పటల్లో ఉంచుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు. గత వర్షాకాలంలో భారీ వర్షాల వలన ఈ గ్రామం చుట్టూ రహదారులు రాకపోకలు నిలిచిపోవడం పడవల సహాయంతో నిత్యవసర సరుకులను స్వచ్ఛంద సంస్థల ద్వారా అందించామని, ఇండ్లు లేనివారికి మొదటి విడతలో కొన్ని ఇండ్లను మంజూరు చేశాం రెండవ విడుతలో అర్హులను గుర్తించి ఇండ్లను అందిస్తామని అన్నారు. పి హెచ్ సి లో సబ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తాం అని, గ్రామంలో ప్రభుత్వ నిధులు ఎక్కువ శాతం లో అందిస్తామని తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్ లో ఉన్నా కూడా రాష్ట్రంలో నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలన్నీ నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఇతర రాష్ట్రాలలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే మన సీఎం రేవంత్ రెడ్డి గారి సారాధ్యంలో రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఇల్లు, ప్రతి పేదవాడికి సన్నబియ్యం రేషన్ షాపుల ద్వారా అందిస్తున్నామని, విద్యార్థినీ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు పెంచామని, మన అక్కాచెల్లెళ్లకు ఉచిత బస్సు సౌకర్యం ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇందిరమ్మ ఇండ్లు విడతల వారీగా అందిస్తామని, జిల్లా యంత్రాంగం కూడా ప్రజలందరికీ అందుబాటులో ఉండి ప్రభుత్వ అమలు చేసిన ప్రతి ఒక్క సంక్షేమ పథకాలను అందించడంలో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా అందిస్తామని, ఏ ఒక్కరు కూడా నిరుత్సాహపడ కూడదని ఇప్పటివరకు మొదటి విడత ఇండ్ల మంజూరు జరిగిందని, రెండో విడత లో మిగిలిన నిరుపేదలకు మంజూరు చేయబడతాయని అన్నారు. గతంలో వాజేడు వెంకటాపురం మండలాలలో మొక్కజొన్న విత్తనాలు కొనుగోలు చేసి రైతులు నష్టపోయారని, రైతులు ఈసారి ఎవరి దగ్గర విత్తనాలు కొనుగోలు చేస్తే వారి నుండి రసీదు తీసుకోవాలని, విత్తనాలను ఎవరైనా రసీదు లేకుండా విక్రయించినట్లయితే వారి వివరాలు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారికీ తెలుపాలని సూచించారు. అంతకుముందు మంత్రి సీతక్క, మంగపేట మండలంలో చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మల్లూరు గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి, వైద్య పరీక్షలకు వచ్చిన రోగుల తో వైద్య సేవల పై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ వ్యాధులను నియంత్రించుటలో వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య ఆరోగ్య శాఖను సూచించారు. ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రులలో నే వైద్య సేవలను పొందాలని, గ్రామాలలో నిర్వహించే ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన వారికి బీపి,

షుగర్ మరియు రక్త పరీక్షలను నిర్వహించి వైద్య సేవలను అందించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో వైద్య సేవలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకుని, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు గ్రామాలలో నిరంతరంగా ఫీవర్ సర్వే, లార్వా డి వాటరింగ్ కార్యక్రమాలు నిర్వహించి, గర్భిణీ స్త్రీలకు మరియు చిన్నపిల్లలకు జ్వరాలు వస్తే ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి తక్షణమే చికిత్సను అందించాలని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 120 మందికి వైద్య సేవలు అందించామని అలాగే 15 జ్వరము కేసులు, బిపి 35 షుగర్ 22, 15 మందికి రక్తపూతల పరీక్షలు నిర్వహించామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ యమున తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ , ఐటిడిఏ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ క్రాంతి కుమార్ జిల్లా కీటకజనిత నియంత్రణాధికారి డాక్టర్ చంద్రకాంత్, ప్రజా ప్రతినిధులు, రైతులు, మండల అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా, జూన్ 27 (తీన్మార్ న్యూస్): జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ని వి.సి సమావేశ మందిరంలో స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మ చారీ లతో కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని హై రిస్క్, హై డెన్సిటీ ఉన్న ప్రాంతాలను గుర్తించాలని, జిల్లాలో అధికంగా ట్రాఫిక్ ఉండే జంక్షన్ల వద్ద అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డులు ఉండాలని, ఫ్లైఓవర్ వద్ద రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలన్నారు. జంక్షన్‌లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని, అవసరమైన లైటింగ్ సౌకర్యం కల్పించాలని, జంక్షన్ల కంటే ముందు ఇరు వైపులా అవసర మైన బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థుల కు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిపించాలని అన్నారు. లారీలు, ట్రాక్టర్లు, భారీ వాహనాలు, కార్లకు ముందు వెనుక తప్పని సరిగా రేడియం స్టిక్కర్లు ఉండాలని, . ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకంపై విస్తృత ప్రచారం కల్పించాలని, బ్లాక్ స్పాట్స్ వద్ద స్పీడ్ లిమిట్ బోర్డులను, యాక్సిడెంట్ ఏరియాలో స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని, ఆటో డ్రైవర్లకు, ట్రాక్టర్ డ్రైవర్లకు రోడ్డు భద్రత, మితీమీరిన వేగం పై అవగాహన కార్యక్రమాలు, అదేవిధంగా వాహనాలకు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తీసుకునే విధంగా అవగాహన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ తిరుపతి రావు, ఆర్అండ్‌బి ఈఈ భీమ్లా, డి.ఈ.ఓ డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి, , బి.సి, మైనారిటీ అధికారులు ఎం.నరసింహస్వామి, శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్లు, వెల్ఫేర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ వృత్తి కళాకారులను ప్రోత్సహించాలి

## కోరిన జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రవీందర్

జనగామ జిల్లా, జూన్ 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బీసీ వృత్తి కళాకారుల ఉత్పత్తుల ప్రదర్శన అమ్మక మహోత్సవం ను ఈనెల 25వ తేదీ నుండి హైదరాబాద్ జిల్లాలోని అంబేద్కర్ విగ్రహం ప్రక్కన ఐమాక్స్ సమీపంలోని ఓపెన్ గ్రౌండ్లో ప్రారంభమైనట్లు తెలిపారు. జూన్ 29వ తేదీ వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందని ఈ ప్రదర్శనలో కుమ్మరి, కమ్మరి, చేనేత, గీత కార్మిక, మేదరి, వడ్రంగి, పూసల తదితర వృత్తులకు చెందిన ఉత్పత్తులు ప్రదర్శించబడి విక్రయించబడుతున్నాయని, తెలియజేస్తూ వృత్తి ఆధారిత చేతివృత్తులకు ప్రోత్సాహం కల్పించడం, కళాకారులకు మార్కెట్ లభ్యత చేకూర్చడమే లక్ష్యంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జనగామ జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని బీసీ వృత్తి కళాకారులు తయారుచేసిన ఉత్పత్తులను కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలని కోరారు.

# కేయూ పాలకమండలి దిష్టిబొమ్మ దగ్ధానికి యత్నం

### అడ్డుకున్న కేయు పోలీసులు

### స్కూలుకు కేటాయించిన భూమి ఆమోదాన్ని వెనక్కి తీసుకోవాలి

### లేదంటే సరైన బుద్ధి చెప్తాం హెచ్చరించిన పిడిఎస్యు విద్యార్థి సంఘం



హనుమకొండ కేయు, జూన్ 27 (తీన్మార్ న్యూస్): శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవన్ ముందు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కేయూ పాలక మండలి సభ్యుల దిష్టిబొమ్మ దగ్ధం కి యత్నం చేయగా కేయు పోలీసులు అడ్డుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ భూములను యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కి ఇవ్వకూడదని ఇప్పటికే యూనివర్సిటీ భూములు కబ్జాలకు గురైనయి అని విద్యార్థులు హాస్టల్ లో ఒక రూమ్ లో నలుగురు నుండి ఐదుగురు ఇబ్బంది పడుతూ ఉంటున్నారని వీరికి నూతన బిల్డింగు కట్టవలసి ఉంటుందని బీటెక్ గర్ల్స్ కాలేజీకి సొంత బిల్డింగ్ లేదని వారికి కొత్త బిల్డింగ్ కట్టాలని రానున్న కాలంలో కొత్త కోర్సులు వస్తే నూతన బిల్డింగ్ కట్టవలసిన అవసరం ఉంటుందని ఇతర అవసరాల కోసము యూనివర్సిటీ భూమి కేటాయించితే మరి రానున్న కాలంలో యూనివర్సిటీ విద్యార్థుల కు కొత్త బిల్డింగులు కట్టడానికి భూములు ఉండవని కాకతీయ యూనివర్సిటీ చట్టాల ప్రకారం యూనివర్సిటీ భూములు యూనివర్సిటీ అవసరాలకు కేటాయించాలని చెపుతున్న ఈ పాలక మండలి సభ్యులు రాజకీయ నాయకుల అతీతంగా ఉంటూ ఇతర అవసరాల కొరకు కేటాయించడం సరైన చర్య కాదని తక్షణమే వారు 15 ఎకరాల భూమి కేటాయించిన ఆమోదాన్ని వెనక్కి తీసుకోవాలని లేనియెడల యూనివర్సిటీలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు రాజేష్,వంశీ, కేశవ,అశోక్,రామ్, సూర్య, నరసింహ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైద్య, విద్య కళాశాలల్లో వసతుల కల్పనకు నివేదిక

## రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ



వరంగల్ జిల్లా, జూన్ 27 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు వైద్య విద్య కళాశాలలకు ఎన్ఎంసి నిబంధనల మేరకు సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వానికి నివేదికను సమర్పించనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, తెలంగాణ ప్రభుత్వం నియమించిన కేఎంసి,నర్సంపేట,జనగామ వైద్య కళాశాలల పర్యవేక్షణ కమిటీ ఛైర్పర్సన్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. శుక్రవారం వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో వరంగల్,

హనుమకొండ జిల్లాల కలెక్టర్లు

డాక్టర్ సత్య శారద స్నేహ శబరీష్, లతో కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, కోఆర్డినేటర్ డాక్టర్ మోహన్ దాస్, వివిధ విభాగాధిపతులు, హనుమకొండ వరంగల్ జిల్లాల్లోని అనుబంధ ప్రభుత్వ ఆస్పత్రుల సూపరింటెండెంట్లతో ప్రభుత్వ ఆసుపత్రులలో వసతుల కల్పనకు కావలసిన వివిధ అంశాలపై కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా కాకతీయ మెడికల్ కళాశాలలో బోధన, బోధనేతర, ల్యాబ్, సిబ్బంది, కావాల్సిన వసతులపై సమీక్షించారు. కేఎంసిలోని హేమటాలజి విభాగాన్ని, వైద్య విద్యార్థినుల వసతి గృహాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి వాటిని గురించిన వివరాలను ప్రిన్సిపల్ రామ్ కుమార్ రెడ్డిని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేఎంసి లో ఉన్న ప్రధానమంత్రి స్వస్థ్య సురక్ష యోజన (పిఎంఎస్ఎస్ వై ) ఆసుపత్రిలోని పలు విభాగాలను జిల్లాల కలెక్టర్లు, వైద్యాధికారులతో కలిసి కమిషనర్ సందర్శించి అక్కడున్న వనరులు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిని సందర్శించి ఓపి విభాగం, ఆరోగ్యశ్రీ, లేబర్ రూమ్, నియోనాటల్ వార్డ్ ల ను కమిషనర్ సందర్శించి ఆయా వార్డుల వివరాలు, ఓపి సేవలు, రిఫరల్స్, ఫాలో అప్, ప్రసూతి సేవలను గురించి, వైద్యులు సిబ్బంది, తదితర వివరాలను వైద్యాధికారులను కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ సమీపంలోని ప్రభుత్వ



ఛాతి, క్షయ వ్యాధుల ఆస్పత్రిని కమిషనర్ సందర్శించి అక్కడికి వస్తున్న పేషంట్స్, అందిస్తున్న ఓపి సేవలను గురించి ఏ విధంగా మెడికల్ వ్యర్థాలను ఎక్కడికి తరలిస్తున్నారు, ఎలా తరలిస్తున్నారనే వివరాలను సంబంధిత వైద్యాధికారులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. వరంగల్ ఎంజీఎంతో పాటు సికేఎం ఆస్పత్రులను సందర్శించి వాటి వివరాలను, సమకూర్చాల్సిన సౌకర్యాలను గురించి వైద్యాధికారులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ విభాగాల్లో వనరుల కొరత, యూజీ మెడికల్ ఎడ్యుకేషన్ ఎన్ఎంసి నిబంధన ప్రకారం ఉండాల్సిన, సమకూర్చాల్సిన సౌకర్యాల గురించి కూలంకషంగా చర్చించారు. కాకతీయ మెడికల్ కళాశాలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు, సౌకర్యాల గురించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు. వరంగల్ ఎంజీఎం, ఆస్పత్రిని ఓపి విభాగాలను సందర్శించి ప్రతిరోజు ఎంతమంది ఓపి సేవలకు వస్తుంటారని, ఓపి నమోదు కోసం ఎన్ని కౌంటర్లను ఏర్పాటు చేశారని కమిషనర్ పర్యవేక్షకులను అడిగి తెలుసుకున్నారు. ఎంజీఎం ఆసుపత్రిలోని ఈ ఔషధీ కేంద్రాన్ని కమిషనర్ పరిశీలించారు. అదేవిధంగా ఎంజీఎం ఆసుపత్రిలో ఓపి సేవల విభాగంలో అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎంజీఎం ఆస్పత్రుల్లోని నియోనాటల్ వార్డులను, వంట గదిని సందర్శించి అక్కడున్న సౌకర్యాలు, కావలసిన పరికరాలు, డాక్టర్లు, నర్సుల వివరాలు కమిషనర్ వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. సీకేఎం ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి ఓపి విభాగం, ఆరోగ్యశ్రీ, లేబర్ రూమ్, నియోనాటల్ వార్డ్ ల ను కమిషనర్ సందర్శించి ఆయా వార్డుల వివరాలు, ఓపి సేవలు, రిఫరల్స్, ఫాలో అప్, ప్రసూతి సేవలను గురించి, వైద్యులు సిబ్బంది, తదితర వివరాలను వైద్యాధికారులను కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ వరంగల్ జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ సాంబశివరావు, టీజీఎంఐడిసి ఈఈ ప్రసాద్, కేఎంసి ఏడి రమేష్, ప్రసాద్, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్వరి, సికేఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షర్మిల, ప్రభుత్వ ఛాతి, క్షయ వ్యాధుల ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ సునీత, ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు



# చిన్నారులకు ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూన్ 27 (తీన్మార్ న్యూస్): జిల్లాలో 0-5 సంవత్సరాలలోపు వయ సు గల పిల్లల ఆధార్ నమోదు చేయిం చాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో విద్య,గ్రామీణాభివృద్ధి, బ్యాంకు, పంచాయతీ, తపాలా,మున్సిపల్ మరియు రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లా స్థాయి ఆధార్ మాని టరింగ్ కమిటీ సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలోని 5 సంవత్సరాలలోపు గల పిల్లలందరి ఆధార్ నమోదు చేయిం చాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఆధార్ నమోదు కేంద్రాలు పని చేయాలని, 5 సంవత్సరాలు, 15 సంవ త్సరాలు దాటిన వారు ఆధార్ బయో మెట్రిక్ చేయించుకోవాలని తెలిపారు. ఆధార్ లేని వారిని గుర్తించి నమోదు చేయించాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, పౌర సేవలు పొందాలంటే ఆధార్ అప్ డేట్ తప్పని సరి అని అన్నారు. ఉద్యోగాల దరఖాస్తులు, బ్యాంకు ఖాతాలు, ధ్రువపత్రాలు, పొందేందుకు, స్థలాల రిజిస్ట్రేషన్, సిమ్ కార్డులు పొందాలంటే ఆధార్ అప్ డేట్ చేసుకోవాలని సూచించారు.పదేళ్ల క్రితం ఆధార్ పొందిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నవీకరించుకోవాలని సూచించారు. ఆధార్ ఆధారంగా కొనసాగుతున్న సేవలను భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్డు వివరాలు పునరుద్ధరించుకోవాలని పేర్కొన్నారు.అంగన్ వాడీ కేంద్రాలు,హాస్పిటల్, పాఠశాలల్లో ఆధార్ ప్రక్రియ చేపట్టి వంద శాతం పూర్తి చేసేలా చూడాలని, విద్యా సంస్థలతో సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని సూచించారు. అప్ డేట్ ప్రక్రియ సంబంధించిన ఆధార్ సేవా కేంద్రాలకు తగిన సూచనలు చేయాలని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆదేశించారు. వివరాలకు టోల్ ఫ్రీ నంబర్ 1947, HELP@uidai.net.inను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆధార్ నమోదు కేంద్రాలు, ఆధార్ కార్డులపై అభ్యంతరాలు ఉంటే కలెక్టరేట్ భవనంలోని ఈ- డిస్ట్రిక్ మేనే జర్ సైదేశ్వరరావు ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రీజి యన్ యుఐడి అసిస్టెంట్ మేనేజర్ మొహ్మద్ సౌభన్, కొత్తగూడెం ఆర్టిఓ మధు, డిప్యూటీ జెడ్ పి సీఈవో చంద్రశేఖర్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, ఎల్డిఎం రామ్ రెడ్డి, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి,నీలయ్య సెర్ప్ అడిషనల్ డి ఆర్ డిఒ రఘు కుమార్ జిల్లా మీసేవ మేనేజర్ మరియు సంభంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అరుదైన ఆపరేషన్ల కి నెలవుగా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి

### విరిగిన దవడకి శస్త్రచికిత్స చేసి అతికించిన వైద్యులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూన్ 27 (తీన్మార్ న్యూస్): సుమారు ఇరవై రోజుల కిందట పాల్వంచ మండలంలోని జగన్నాథపురం గ్రామ%శీ% నుండి చైతన్య ప్రకాష్ అనే వ్యక్తి తాపి పనులు చేస్తూ మూడవ అంతస్తు నుండి జారీ కింద పడగా దవడ బొక్క చితికి విరిగిపోయింది. తీవ్ర ఇబ్బందులతో పాల్వంచ ఆసుపత్రికి రాగా డా వంశీ కృష్ణ పరిశీలించి ఆపరేషన్ చేసి విరిగిన దవడ బొక్కను శస్త్రచికిత్స చేసి ప్లేట్స్ పెట్టి అతికించి భవిష్యత్తులో నమలడానికి ఇబ్బంది లేకుండా పూర్తి స్థాయిలో మంచి చికిత్స అందించారు. నేడు దవడకి పెట్టిన అర్చ్ బార్స్ తీసేసి పరీక్షించి ఇంటికి పంపించారు. ప్రభుత్వ ఆసుపత్రి లో ఇంత మంచి చికిత్స చేసినందుకు చైతన్య పాల్వంచ వైద్యులకు,వైద్య సిబ్బందికి ధన్యవాదాలు తెలిపాడు. జిల్లాలో ఇటువంటి ఆపరేషన్ ప్రభుత్వ ఆసుపత్రి లో చేయడం అరుదు.సుమారు లక్ష రూపాయలు విలువైన ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేసి రోగిపై భారం పడకుండా ఇతర ప్రాంతాలకు పంపకుండా స్థానికంగానే చికిత్స చేసిన వైద్యుడు డా వంశీ కృష్ణ , ఆసుపత్రి సూపరింటెండెంట్ డా రామ్ ప్రసాద్ , పాల్వంచ ఆసుపత్రి సిబ్బంది ని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావు,జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్, డీసి హెచ్ ఎస్ రవి బాబు అభినందించారు.

## ముగిసిన మూడు రోజుల పరిశీలన

### కలెక్టర్ ని కలిసిన కేంద్ర బృంద సభ్యులు

### భూగర్భ జల సంరక్షణ తీరు బాగుందని సంతృప్తి వ్యక్తం చేసిన బృందం



జనగామ జిల్లా, జూన్ 27 (తీన్మార్ న్యూస్): జల శక్తి అభియాన్ కింద నేషనల్ వాటర్ అవార్డు లో భాగం గా క్షేత్ర స్థాయి పరిశీలనకై వచ్చిన కేంద్ర బృందం పర్యటన శుక్రవారం ముగియడంతో బృంద సభ్యులు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూగర్భజల సంరక్షణకై చేపట్టిన చర్యలు,గ్రామాలలో పారిశుద్ధ నిర్వహణ తీరు బాగుందన్నారు. బతుకమ్మ కుంట అభివృద్ధి కూడా భూ గర్భ జలాల సంరక్షణ కి చాలా ఉపయోగపడుతుందన్నారు. అనంతరం మన జిల్లా మన నీరులో భాగంగా తక్కువ ఖర్చుతో కలెక్టరెట్ లో నిర్మించిన ఇంకుడు గుంత ని కేంద్ర బృందం సభ్యులు పరిశీలించి చాలా మంచి కార్యక్రమమని పేర్కొన్నారు. కాగా ఈ మూడు రోజుల పర్యటనలో భాగంగా కేంద్ర బృంద సభ్యులు అశ్వరావు పల్లి ఆర్ఎస్ రిజర్వాయర్, మీదిగొండ చెక్ డాం, వెల్ది లో బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్, చాగల్లు లో ఆయిల్ ఫామ్ సాగు , నెల్లుట్లలో ఇంకుడు గుంతలు,కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ ప్లాంటేషన్ నర్సరీ, రఘునాథ్ పల్లిలో ఫీజో ఎలక్ట్రిక్ మీటర్ పాలకుర్తిలో ఫామ్ పాండ్స్, వాటర్ ట్యాంకు, పైప్ లైన్ నిర్మణాలు, కంపోస్ట్ షెడ్డు, జనగాం లోని బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు మొదలగునవి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డిఆర్డిఓ వసంత తదితరులు పాల్గొన్నారు

# మహిళా డెయిరీ ఏర్పాటుకు సత్వర చర్యలు చేపట్టాలి

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



హనుమకొండ జిల్లా, జూన్ 27 (తీన్మార్ న్యూస్): పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు కావాల్సిన చర్యలు సత్వరంగా అధికారులు తీసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పరకాల మహిళా డెయిరీ ఏర్పాటు, నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, పలు శాఖల జిల్లా అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా డెయిరీ భవన నిర్మాణం, పాల సేకరణ, డెయిరీ ద్వారా పాలు సరఫరా, మౌలిక వసతుల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలు గురించి ఎమ్మెల్యే, కలెక్టర్లు, ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళా డెయిరీ ఏర్పాటుకు సంబంధించిన వివిధ అంశాలపై ఆయా శాఖల అధికారులు సమన్వయంతో త్వరగా చర్యలు చేపట్టాలన్నారు. మిల్క్ సెంటర్ల ఏర్పాటు, రవాణా, సొసైటీ ఏర్పాటు, మార్కెటింగ్, చెల్లింపులు, తదితర అంశాలపై ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల డీఆర్డీవోలు మేన శ్రీను, కౌసల్య దేవి, సహకార అధికారులు సంజీవ రెడ్డి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రహదారుల భద్రతపై తనిఖీలు నిర్వహించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### వివిధ శాఖల అధికారులతో రోడ్డు భద్రతపై సమీక్షా



హనుమకొండ జిల్లా, జూన్ 27 (తీన్మార్ న్యూస్): రహదారుల భద్రతా చర్యల్లో భాగంగా ప్రతి 15 రోజులకు ఒకసారి ఆర్ అండ్ బి, పోలీస్, జాతీయ రహదారులు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్డు భద్రతపై రోడ్లు, భవనాలు, పోలీస్, జాతీయ రహదారులు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖలు రోడ్డు భద్రతకు తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల్లో రద్దీ ప్రాంతాలు, ప్రమాదకర ప్రాంతాలు, క్రిటికల్ జంక్షన్స్ లను గుర్తించి సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కటాక్షపూర్ వద్ద నిర్మాణంలో జాతీయ రహదారి పై ప్రమాదాల నివారణకు రేడియం తో కూడిన సైన్ బోర్డులు, బ్లీంకర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి ఆ జాబితాను అందజేయాలన్నారు. ప్రమాదాల నివారణకు మూతలు లేని, నిర్మాణ పనులు జరుగుతున్న చోట్ల, మ్యాన్ హోల్స్ వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. పలువురు అధికారులు సూచించిన అంశాలపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, నేషనల్ హైవేస్ ఈఈ మనోహర్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# 2029 పోలీస్ క్రీడల ఆతిథ్య దేశంగా భారత్

### అహ్మదాద్ వేదికగా క్రీడా పోటీల నిర్వహణ

### వివరాలు వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ,జూన్ 27 :** ప్రపంచ పోలీసు క్రీడల ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైంది. ప్రతిష్టాత్మకమైన 2029 ప్రపంచ పోలీస్, అగ్నిమాపక క్రీడలకు అహ్మదాబాద్ వేదిక కానుంది. ఈ క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైనట్టు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా ఈ క్రీడలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ అవకాశం దక్కడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. 'పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకొంది. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది. 1985 నుంచి రెండేళ్లకు ఒకసారి ప్రపంచ పోలీసు, అగ్నిమాపక కీడ్రలు



జరుగుతున్నాయి. ఇప్పటివరకు 20 సార్లు ఈ పోటీలు జరిగాయి. అమెరికా 8, కెనడా 5, యూరప్ 4, బ్రిటన్ 2, చైనా ఒకసారి ఈ క్రీడలు నిర్వహించాయి. 2007 నుంచి 2023 వరకు భారత పోలీసు సిబ్బంది 1400 పతకాలు గెలుచుకున్నారు' అని అమిత్ షా వివరించారు. ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికవడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా వివరాలు వెల్లడించారు. ప్రతి భారత పౌరుడికి ఇది గొప్ప గర్వకారణమని అమిత్ షా పేర్కొన్నారు. పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకుందని అమిత్ షా తెలిపారు. 2023 కెనడాలో జరిగిన 20 పోలీసు క్రీడల్లో 343 పథకాలను 133 మంది పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు. వీటిలో 224 బంగారు, 82 వెండి, 37 కాంస్య పథకాలు ఉన్నాయి. 2007 నుంచి 2023 వరకు 1400 పథకాలను భారత పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు.

## కన్యాకుమారిలో కుండపోత వర్షం

**చెన్నై,జూన్ 27 :** తమిళనాడు కన్యాకుమారి జిల్లాలో గురువారం రాత్రి నుంచి కుండపోతగా కురిసిన వర్షానికి జనజీవనం స్తంభించింది. మీనాక్షిపురం రోడ్డు, కోట్టార్ రోడ్డు, అసంబు రోడ్డు తదితర రహదారులలో మోకాలి లోతున నీరు ప్రవహించింది. విద్యార్థులు గొడుగులు పట్టుకుని వెళ్లారు. సుశీంద్రం, అంజుగ్రామం, మయిలాడి, కొట్టారమ్ తదితర ప్రాంతాల్లోనూ చెదురుముదురుగా వర్షాలు కురిశాయి. కాళికేశం, గిరిప్పారై ప్రాంతాల్లో వరద పరిస్థితులు చోటుచేసుకున్నాయి. పేచ్చిపారై, పెరుంజాని, సిత్రారు జలాశయాల పరివాహక ప్రాంతాల్లోనూ భారీగా వర్షాలు కురిశాయి. పేచ్చిపారై డ్యాంలో గురువారం ఉదయం నీటిమట్టం 44.21 అడుగులకు చేరింది. డ్యాంలో సెకనుకు 1285 ఘనపుటడుగుల జలాలు ప్రవేశిస్తున్నాయి. డ్యాం నుంచి సెకను 753 ఘనపుటడుగుల చొప్పున దిగువకు వదులుతున్నారు. పెరుంజాని డ్యాంలోను నీటిమట్టం 69.45 అడుగులకు పెరిగింది. డ్యాంలోకి సెకనుకు 900 ఘనపుటడుగుల చొప్పున జలాలు ప్రవేశిస్తున్నాయి. ఈ వర్షాల వల్ల కాళికేశం, గిరిప్పారై, తడింగారోహణం ప్రాంతాల్లోని రబ్బరు తోటల్లో అడుగులోతున నీరు ప్రవహిస్తోంది. దీనితో రబ్బరు కోత పనులు ఆగిపోయాయి.

## ఖమేనీని అంతమొందించాలని అనుకున్నాం

### ఇజ్రాయిల్ రక్షణ మంత్రి కాట్జ్ సంచలన ప్రకటన

**టెల్‌అవీవ్,జూన్27 :** ఇజ్రాయెల్‌-ఇరాన్ మధ్య యుద్ధం ముగిసింది. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణతో 12 రోజులుగా సాగిన యుద్ధానికి తెపడింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారాయి. అయితే, ఈ యుద్ధంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని అంతమొందించాలనుకున్నట్లు ఇజ్రాయెల్ తాజాగా ప్రకటించింది. అయన కోసం తీవ్రంగా గాలించినట్లు తెలిపింది. అయితే, ఖమేనీ అత్యంత సురక్షితమైన బంగర్‌లోకి వెళ్లిపోవడంతో ఆ ప్రయత్నం విఫలమైనట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ తాజాగా తెలిపారు. ఓ పబ్లిక్ టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కాట్జ్ మాట్లాడుతూ.. 'ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీని అంతం చేయాలనుకున్నాం. ఇందుకోసం తీవ్రంగా ప్రయత్నాలు చేశాం. కానీ, అతను అత్యంత సురక్షితమైన ప్రాంతానికి వెళ్లిపోవడంతో మా కార్యాచరణకు అవకాశం లేకుండాపోయింది. ఆయన మాకు అందుబాటులో ఉండి ఉంటే.. బయటకు తెచ్చే వాళ్లం. ఖమేనీ కోసం తీవ్రంగా గాలించాం' అని కాట్జ్ పేర్కొన్నారు.

## మూడు రాష్ట్రాలకు బిజెపి పర్యవేక్షకులు

### సంస్థాగత ఎన్నికల నిర్వహణ బాధ్యతలు

**న్యూఢిల్లీ,జూన్27 :** మూడు రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికల పర్యవేక్షణకు రాష్ట్ర ఎన్నికల అధికారులను బీజేపీ శుక్రవారంనాడు నియమించింది. మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు ఈ నియామకాలు జరిపింది. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు మహారాష్ట్రకు, హర్ష్ మల్హోత్రా ఉత్తరాఖండ్‌కు, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ పశ్చిమబెంగాల్‌కు రాష్ట్ర ఎన్నికల అధికారులుగా నియమితు లయ్యారు. మూడు రాష్ట్రాల్లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ మండలి సభ్యుల ఎన్నికలకు కేంద్రం తరపు ఇన్‌చార్జులుగా వీరు వ్యవహరిస్తారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్థానంలో కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరగాల్సి ఉండటంతో పార్టీ సంస్థాగత ఎన్నికల పక్రియ కొనసాగుతోంది. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాలంటే ఆయా రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంటుంది. 37 రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికలు జరగాల్సి ఉండగా, జాతీయ అధ్యక్ష ఎన్నికల పక్రియకు కనీసం 19 చోట్ల ఎన్నికలు పూర్తికావాల్సి ఉంటుంది. ఇంతవరకూ 14 చోట్ల పార్టీ పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. బీజేపీ కీలక రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, గుజరాత్‌లోనూ పార్టీ సంస్థాగత ఎన్నికలు ఇంకా పూర్తికాలేదు. ఈ రాష్ట్రాలకు జనవరిలోనే రాష్ట్ర ఎన్నికల అధికారులను పార్టీ నియమించింది. పార్టీ జాతీయ అధ్యక్షుడి పదవీకాలం మూడేళ్ల పాటు ఉంటుంది. 2020 జనవరిలో జేపీ నడ్డా పార్టీ అధ్యక్షుడి పగ్గాలు చేపట్టారు. అయితే 2024లో లోక్‌సభ ఎన్నికల కారణంగా ఆయన పదవీకాలాన్ని పొడిగించారు. కొత్త అధ్యక్షుడి నియామకం జరిగేంత వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారు.

## కోల్‌కతాలో మరో దారుణ ఘటన

### లా విద్యార్థినిపై సామూహిక అత్యాచారం

**కోల్‌కతా,జూన్27 :** మెడికల్ విద్యార్థిని హత్యాచాగర ఘటన మరువక ముందే కోల్‌కతాలో మరో ఘోరమైన ఘటన చోటుచేసుకుంది. ఓ లా విద్యార్థినిపై కళాశాల ప్రాంగణంలోనే సామూహిక అత్యాచారం జరిగింది. ఇటీవల ఇదే రాష్ట్రంలో ఓ జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా కుదిపేసిన సంగతి తెలిసిందే. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కస్బాలోని సౌత్ కోల్‌కతా లా కళాశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈనెల 25 రాత్రి ఓ విద్యార్థినిని కొందరు వ్యక్తులు బలవంతంగా సెక్యూరిటీ సిబ్బంది గదిలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. మరుసటిరోజు దీనిపై కేసు నమోదవడంతో.. ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారిలో ఇద్దరు సిబ్బంది కాగా మరొకరు పూర్వ విద్యార్థి అని గుర్తించారు. బాధితురాలికి ప్రాథమిక చికిత్స అందించి, పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై భాజపా నేత అమిత్ మాలవీయా స్పందించారు. ఈ దారుణాన్ని ఖండించిన ఆయన.. రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. 'ఘోరం. లా విద్యార్థినిపై కాలేజీలో సామూహిక అత్యాచారం జరిగింది. నిందితుల్లో ఒక పూర్వ విద్యార్థితో పాటు ఇద్దరు సిబ్బంది కూడా ఉన్నారు. ఆశ్చర్యకరమైన విషయమేమంటే.. టీఎంసీ పార్టీకి చెందిన ఓ సభ్యుడు కూడా ఇందులో ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్జీకర్ భయానక ఘటనను మరవకముందే మరో ఘటన చోటుచేసుకుంది. పశ్చిమబెంగాల్‌లో ఇలాంటి దారుణాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. సీఎం మమతా బెనర్జీ పాలనలో ఇక్కడి మహిళలకు భద్రత లేకుండా పోయింది. అత్యాచారం ఇక్కడ నిత్యకృత్యంగా మారింది. బాధితురాలికి, ఆమె కుటుంబసభ్యులకు భాజపా అండగా ఉంటుంది. ప్రతి నిందితుడికి శిక్ష పడేవరకు ఊరుకోం' అని ఆయన ఎక్స్‌లో రాసుకొచ్చారు.

## జీవితకాలం ముగిసిన వాహనాలకు షాక్

### ఇంధనం నిలిపవేసేందకు సర్కార్ సన్నాహాలు



**న్యూఢిల్లీ,జూన్27 :** జీవితకాలం ముగిసిన వాహనాలకు ఢిల్లీ ప్రభుత్వం షాక్ ఇవ్వనుంది. ఆ వాహనాలకు జూలై 1, 2025 నుండి ఆయిల్ పంపుల వద్ద ఇంధనాన్ని నిషేధించేందుకు ఢిల్లీ ప్రభుత్వం రెడీ అయ్యింది. అలాంటి వాహనాలకు ఇంధనాన్ని నింపకుండా ఉండేందుకు.. ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఆ÷ఎఆఅ) ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరా సిస్టమ్‌ల సహాయంతో ఇంధన స్టేషన్‌లకు వచ్చే వాహనాలను పర్యవేక్షిస్తుంది. కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ఆదేశం ప్రకారం, అన్ని జీవితకాలం ముగిసిన వాహనాలను వాటి రిజిస్ట్రేషన్ తో సంబంధం లేకుండా ఢిల్లీలో ఇంధనం నింపడంపై నిషేధం విధించనున్నారు. కాగా, నిబంధనల ప్రకారం, వాహన యజమానులు మొదటిసారి అఫిడవిట్ సమర్పించిన తర్వాత వారి కార్లను తీసుకెళ్లడానికి అనుమతించబడతారు. కానీ రెండవసారి.. అలాంటి వాహనాలను వెంటనే జప్తు చేస్తారు. ఢిల్లీ-ఔఅఖీ ప్రాంతంలో జీవితకాలం ముగిసిన వాహనాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. నివేదికల ప్రకారం, ఢిల్లీలో జీవితకాలం ముగిసిన బైకుల సంఖ్య 62 లక్షలు ఉండగా.. నాలుగు టైర్ల వాహనాల సంఖ్య 41 లక్షలు. ఇక, ఔఅఖీ (నేషనల్ క్యాపిటల్ రీజియన్)ను పరిగణనలోకి తీసుకుంటే.. హర్యానాలో సుమారు 27.5 లక్షల వాహనాలు, ఉత్తరప్రదేశ్‌లో 12.4 లక్షలు, రాజస్థాన్‌లో 6.1 లక్షల వాహనాలు జీవితకాలం ముగిసిపోయాయి. 2018లో, సుప్రీంకోర్టు ఢిల్లీలో 10 సంవత్సరాల కంటే పాత డీజిల్ వాహనాలను, 15 సంవత్సరాల కంటే పాత పెట్రోల్ వాహనాలను నిషేధించింది.

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని పార్లమెంటులో లేవనెత్తుతా

### కెసిఆర్, కెటిఆర్ ఇద్దరూ జైలు కెళ్లాల్సిందే: కొండా

**హైదరాబాద్,జూన్ 27 :** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కెసిఆర్, కెటిఆర్ ఇద్దరూ జైలుకు వెళ్లాల్సిందేనని భాజపా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ నేరం తక్కువ చేసి చూడరాదన్నారు. ట్యాపింగ్ పై ఫిర్యాదు చేసినందుకే తనపై తప్పుడు కేసులు పెట్టారని భాజపా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసినందుకు మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ జైలుకు వెళ్లాలన్నారు. ఈ కేసు విచారణలో భాగంగా శుక్రవారం ఆయన సిట్ ఎదుట హాజరయ్యారు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఆయన్ని అధికారులు ప్రశ్నించారు. వాంగ్మూలం నమోదు చేసుకున్నారు.అనంతరం విశ్వేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ నిరూపించేందుకు అవసరమైతే కేంద్రం సాయం తీసుకోవాలన్నారు. 'ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతాం. మళ్లీ ఫోన్ ట్యాపింగ్ జరగకుండా ఉండాలంటే కేసీఆర్, కేటీఆర్‌కు శిక్షపడాలి. గతంలో నా ఫోన్ చాలాసార్లు ట్యాప్ అయ్యింది. దీనిపై గతంలోనూ నేను ఫిర్యాదు చేశాను' అని విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల వేళ విశ్వేశ్వర్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ అయినట్లు అధికారులు కూడా గుర్తించారు. సీడీఆర్ లిస్టులో ఆయన నంబర్ ఉన్నట్లు సిట్ తెలిపింది.

## రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాల తొలగింపు వ్యవహారం

### ఆర్‌ఎస్‌ఎస్ నేత వ్యాఖ్యలతో ముసుగు తొలగిందన్న రాహుల్

**న్యూఢిల్లీ,జూన్27 :** రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాలను తీసేయాలని ఆర్‌ఎస్‌ఎస్ నేత దత్తాత్రేయ హోసబాలే చేసిన వ్యాఖ్యలు కొత్త వివాదానికి కారణమయ్యాయి. బీజేపీ సైద్ధాంతిక గురువు ఆర్‌ఎస్‌ఎస్ ఈ పదాలను కొనసాగించడంపై చర్చకు పిలుపునిచ్చిన తర్వాత ప్రతిపక్షాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వివాదంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. 'ఆర్‌ఎస్‌ఎస్ ముసుగు మళ్లీ తొలగిపోయింది.' అని రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'రాజ్యాంగం వారికి కోపం తెప్పిస్తుంది ఎందుకంటే అది సమానత్వం, లౌకికవాదం మరియు న్యాయం గురించి మాట్లాడుతుంది. రాజ్యాంగాన్ని కోరుకోవడం లేదు? వారికి మనుస్మృతి కావాలి.' అని ట్వీట్ చేశారు. 'వారు అణగారిన మరియు పేదల హక్కులను తొలగించి వారిని మళ్ళీ బానిసలుగా చేసుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. రాజ్యాంగం వంటి శక్తివంతమైన ఆయుధాన్ని వారి నుండి లాక్కోవడం వారి నిజమైన ఎజెండా. ఆర్‌ఎస్‌ఎస్ ఇలాంటి కలలు కనడం మానేయాలి. మేము వారిని ఎప్పటికీ విజయవంతం కానివ్వము' అని అన్నారు. 1976లో రాజ్యాంగ పీఠికలో చేర్చిన 'సెక్యులర్', 'సోషలిస్ట్' అనే పదాలను తొలగించాలని ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబాలే డిమాండ్ చేశారు. 1975లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ విధించిన ఎమ్జ్గ÷న్సీ గురించి ఆయన విమర్శలు చేశారు.

## నిజామాబాద్‌కు రేపు అమిత్ షా

**హైదరాబాద్,జూన్27 :** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. నిజామాబాద్‌కు అమిత్ షా రానున్నారు. ఆదివారం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయానికి ఆయన చేరుకోనున్నారు. అక్కడి నుంచి నిజామాబాద్‌కు బయల్దేరతారు. అక్కడ జరిగే వివిధ కార్యక్రమాల్లో అమిత్ షా పాల్గొననున్నారు. నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. అలాగే, బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్ తండ్రి, దివంగత కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డి శ్రీనివాస్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించనున్నారు.

## ఇస్కాన్ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర

**హైదరాబాద్, జూన్ 27 :** భాగ్యనగరంలో జగన్నాథుడి రథయాత్ర ఘనంగా కొనసాగింది. ఇస్కాన్ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తున్నారు. సికింద్రాబాద్, లోయర్ ట్యాంక్ బండ్ వద్దనున్న ఇస్కాన్ మందిరాల నుంచి వేర్వేరుగా ఈ కార్యక్రమాలు కొనసాగాయి. నగరవాసులు భారీగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. సికింద్రాబాద్ ఇస్కాన్ టెంపుల్ నుంచి బయల్దేరిన రథయాత్ర మోండామార్కెట్ నుంచి వెళ్తుండగా.. మహిళలు అందమైన రంగవల్లులు వేసి జగన్నాథుడికి స్వాగతం పలికారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో వాంగ్మూలం నమోదు

### సిట్ ముందు వివరణ ఇచ్చిన కామారెడ్డి కాంగ్రెస్ నేత

**హైదరాబాద్,జూన్27 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు దేవరాజు గౌడ్ సిట్‌కు వాంగ్మూలం ఇచ్చారు. 2023 ఎన్నికల సమయంలో దేవరాజు గౌడ్ ఫోన్ ట్యాప్ అయ్యింది. దీంతో సిట్ అధికారుల నుంచి సమాచారం అందడంతో వాంగ్మూలం ఇచ్చేందుకు శుక్రవారం జూబ్లీహిల్స్ సిట్ కార్యాలయనికి దేవరాజు వచ్చారు. కాంగ్రెస్ నేత నుంచి సిట్ అధికారులు స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. సిట్‌కు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం దేవరాజు మీడియాతో మాట్లాడారు. సిట్ పిలుపు మేరకు వాంగ్మూలం ఇవ్వడానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. 2023 ఎలక్షన్ సమయంలో సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లా నుంచి పోటీ చేశారని... అదే సమయంలో తాను కూడా ఆ జిల్లా గెలుపు బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు. తమ ప్రణాళికలు తెలుసుకునేందుకే ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని చెప్పారు. చట్టానికి వ్యతిరేకంగా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో తన ఇంటిలో అక్రమంగా సోదాలు చేశారని అన్నారు. ఎలక్షన్ టైమ్‌లో తన ఫోన్ ట్యాప్ అయినట్టు అనుమానం వచ్చిందని చెప్పుకొచ్చారు. ఆ టైంలో తనతో పాటు కుటుంబ సభ్యులు, అనుచరుల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేసి ఇబ్బందులకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న అసలు వ్యక్తుల్ని గుర్తించి శిక్షించాలని దేవరాజు గౌడ్ డిమాండ్ చేశారు. మరోవైపు చేవెళ్ల ఎంపీ, బీజేపీ నేత కొండ విశ్వేశ్వర్ రెడ్డి కూడా సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చారు. 2023 నవంబర్‌లో ఎంపీ ఫోన్ ట్యాప్ అయినట్లు గుర్తించిన సిట్ అధికారులు.. వాంగ్మూలం ఇవ్వాల్సిందిగా సమాచారం అందజేశారు. ఉదయం ఎంపీ.. సిట్ కార్యాలయానికి రాగా.. ఆయన స్టేట్‌మెంట్‌ను అధికారులు రికార్డు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులకు స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు ఈ సందర్భంగా ఎంపీ తెలిపారు. మునగోడు, దుబ్బాక, హుజురాబాద్ ఎన్నికల సందర్భంలో తన ఫోన్ ట్యాప్ అయినట్టు సిట్ అధికారులు చూపించారని.. దీంతో బీఆర్‌ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చాక తన ఫోన్‌ట్యాప్ అయినట్లు కన్ఫామ్ అయ్యిందని ఎంపీ కొండ విశ్వేశ్వర రెడ్డి వెల్లడించారు.

# విమాన ప్రమాద బాధితులకు సాయం

## ట్రస్ట్‌ను ఏర్పాటు చేసే యోచనలో టాటా



**న్యూఢిల్లీ,జూన్ 27 :** ఎయిరిండియా విమానం ఏఐ 171 ప్రమాద బాధితులకు ఆర్థికసాయం అందించేలా ఓ ట్రస్ట్‌ను ఏర్పాటుచేయాలని టాటా సన్స్ బోర్డును అనుమతి కోరింది. గురువారం జరిగిన కీలక సమావేశంలో ఈ ప్రతిపాదన తీసుకొచ్చినందుకు టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ సభ్యులను అభినందించినట్లు ఓ ఆంగ్ల పత్రిక కథనంలో వెల్లడించింది. ఈ సమావేశానికి టాటా ట్రస్ట్ నామినీలు నోయల్ టాటా, వేణు శ్రీనివాసన్, విజయ్‌సింగ్ హాజరయ్యారు. ఈ ట్రస్ట్‌కు రూ.500 కోట్లు కేటాయించేలా అనుమతులు కోరింది. ఈ విమాన దుర్ఘటనను టాటా సంస్థ చాలా సీరియస్‌గా తీసుకొంది. ఎయిరిండియా రోజువారీ కార్యకలాపాల పర్యవేక్షణ బాధ్యతను నేరుగా టాటాసన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తన చేతుల్లోకి తీసుకొన్నట్లు వార్తలొస్తున్నాయి. సంస్థకు ఈ దుర్ఘటన పెనుసవాలుగా మారడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వంతో సంబంధాలు, ప్రయాణికుల భద్రతను అంచనా వేయడం, విమానాల నిర్వహణ, సిబ్బంది సంక్షేమం వంటివి ఆయన పరిధిలోకి రానున్నాయి. తమ సంస్థలు కష్టాల్లో ఉన్నప్పుడు ఛైర్మన్లు స్వయంగా రంగంలోకి దిగి వాటిని ఎదుర్కోవడం టాటా గ్రూపులో ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయం. 1989లో టాటాస్టీల్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకొని దాదాపు 50 మంది చనిపోయారు. నాడు జేఆర్‌డీ టాటా స్వయంగా రంగంలోకి దిగి ఈ సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. ఇక టాటా ÷నాన్స్ కుంభకోణం, 26/11 తాజ్ హోటల్‌పై ఉగ్రదాడి సందర్భంగా ఆ వ్యవహారాలను నాటి ఛైర్మన్ రతన్ టాటా స్వయంగా పర్యవేక్షించారు. ఎన్.చంద్రశేఖరన్‌కు కూడా టీసీఎస్‌ను సంక్షోభాల నుంచి బయటపడేసిన రికార్డు ఉంది. ఇక తాజ్ హోటల్‌పై ఉగ్రదాడులు జరిగిన వేళ కూడా టాటా గ్రూప్ ఓ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసింది. బాధిత ఉద్యోగుల కుటుంబాలకు దీర్ఘకాలంపాటు ఆర్థిక, నైతిక మద్దతును అందించింది. వాస్తవానికి తొలుత టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్ రెండు వేర్వేరు ట్రస్ట్‌లను ఏర్పాటుచేయాలని భావించింది. వీటిల్లో ఒకటి భారతీయ బాధితుల కుటుంబాలను చూసుకొనేందుకు కాగా.. మరొకటి విదేశీ బాధితుల కుటుంబాల కోసం. తాజాగా ట్రస్ట్‌కు కేటాయించే సొమ్ముతో 271 బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించడం, క్షతగాత్రుల వైద్య ఖర్చులు, మెడికల్ కాలేజీ పునరుద్ధరణ, సమీపంలో విమాన శకలాల కారణంగా దెబ్బతిన్న వాటిని పునరుద్ధరించడం వంటి పనులు చేపట్టనుంది. మిగిలిన మూల నిధిని బాధిత కుటుంబాల దీర్ఘకాలిక అవసరాలు తీర్చడానికి వినియోగించాలని భావిస్తున్నారు. త్వరలోనే ట్రస్ట్‌ను రిజిస్టర్ చేసే అవకాశం ఉంది. ఇదే భారత, విదేశీ బాధితుల కుటుంబాలకు నేరుగా సాయం చేస్తుంది. ఈ కార్యక్రమానికి టాటా మోటార్స్ సీఎఫ్‌వో పీబీ బాలాజీ నేతృత్వం వహించనున్నారు. ఆయనకు నియంత్రణ సంస్థలు, ఫైనాన్షియల్, కార్పొరేట్ గవర్నెన్స్‌లో మంచి అనుభవం ఉంది.





# ప్రజల ఎజెండాను విస్మరిస్తున్న పాలకులు !

ప్రజల ఆకాంక్షలకోసం పోరాడుతాం...ప్రజల సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేస్తామని ఏర్పడ్డ ప్రాంతీయ పార్టీలు లక్ష్యాలను విస్మరించాయి. అధికారం రాకముందు ఒకలా, వచ్చిన తరవాత మరోలా వ్యవహరించి ప్రజలకు గుదిబండగా మారాయి. అధికారాన్ని కుటుంబ వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీతంగా అవినీతికి పాల్పడ్డాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్ వైపో, బీజేపీ వైపో మళ్లుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల అవినీతి వ్యవహారాలే అని చెప్పు కోవాల్సిందే. ఈ క్రమంలో బిజెపి తన విధానాలు మార్చుకుంటే తప్ప మరింతగా నిలబడలేదు. ప్రజల్లో ఆందరణ పొందలేదు. ఉమ్మడి ఎపిలో బిఆర్‌ఎస్, వైకాపాలు ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపాయి. కానీ అప్పులు చేసి రాష్ట్రాలను కుప్ప చేసి వెళ్లాయి. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ కూడా అప్పులపైనే కాలం వెళ్లదీస్తోంది. అప్పులు చేయకుండా ముందుకు అడుగు వేయలేని దుస్థితిలో రాష్ట్రాలు ఉన్నాయి. ఉచిత పథకాలు, పందేరాలతో రోజురోజుకు ఆర్థిక వ్యవస్థ క్షీణిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఇదే పాలనగా, ఇదే అభివృద్ధిగా చూపుతున్నారు. మోడీ అవినీతి పాలన అంటూ బిజెపి ప్రచారం చేసుకుంటున్నా...ప్రజలకు ఒనగూరుతున్న ప్రయోజనాలు కానరావడం లేదు. నిత్యావసర ధరలు, నిరుద్యోగంపై చర్చించే దమ్ము లేదు. ఎన్‌డిఎ భాగస్వామ్య పార్టీలు ఇప్పుడు బలపడ్డా వారు కూడా మోడీ భజనలో తరించిపోతున్నారు. చంద్రబాబు, నితీశ్ కుమార్ ఈ కోవలోకి చెందినవారుగా చూడాలి. ఇకపోతే మోడీ తీసుకున్న కాంగ్రెస్ ముక్త భారత్ నినాదాం పేలవంగా మారింది. ప్రజలు మోడీ పిలుపునకు పెద్దగా స్పందించడం లేదు. ఎమర్జెన్సీ గురించి ఇంకా మాట్లాడాల్సిన అవసరం లేదు. అయితే ఆనాటి చీకటి రోజులు అంటూ ఉపన్యాసాలు గుప్పిస్తున్నారు. అందుకే మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ వైపు కొందరు మొగ్గు చూపారు. దీంతో ఆ పార్టీ బలమైన విపక్షంగా ఎదగింది. పథకాలు, ప్రజల ప్రయోజనాలు పట్టించుకుంటే కాంగ్రెస్ ఎదిగే అవకాశం లేకుండా పోయేది. కేవలం మోడీ హామీలు నినాదాలుగా మారుతున్నాయి. విధానాలు అటకెక్కుతున్నాయి. బిజెపి కన్నా కాంగ్రెస్ మేలన్న వాదన మెల్లగా బలోపేతం కావడానికి పరిస్తితులే కారణమని గుర్తించాలి. ఎన్‌డిఎ మిత్రపక్షాల అండతో మోడీ గద్దెనెక్కారు. అయినా మోడీ తన విధానాలు మార్చుకోవడం లేదు. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలు తేడా వస్తే మోడీని గద్దె దింపడానికి వెనకాడరని గుర్తించాలి. చంద్రబాబు గతంలో అలిగి కాంగ్రెస్ జెండా పట్టుకున్నారు. ఇలాంటి ఉదాహరణలు చాలా ఉన్నాయి. అందువల్ల మోడీ క్షేత్రస్థాయి సమస్యలపై దృష్టి సారించాలి. ఉదాహరణకు హైదరాబాద్ మెట్రో విస్తరణ, కంటోన్మెంట్‌లో రోడ్ల విస్తరణ వంటి విషయాల్లో ప్రజల అవసరాలను చూడాలి. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని ప్రజల సమస్యలను విస్మరిస్తే బిజెపికి కీడు జరగగలదు. స్థాని క బిజెపి నేతలు కూడా అభివృద్ధికి సంబంధించి పనుల విషయంలో కీలకంగా ఉండాలి. కేవలం డబుల్ ఇంజిన్ సర్కారే శరణ్యమని కబుర్లు చెప్పడం మానుకోవాలి. మరోవైపు ప్రాంతీయ పార్టీలకు దర్యాప్తు సంస్థల పనితీరు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. కేజ్రీవాల్ తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్న వేళ గుజరాత్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఓ స్థానం గెలవడం ఆశ్చర్యం కలిగించక మానదు. ప్రస్తు పరిస్థితుల్లో ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే

ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం. లేదా ప్రాంతీయ పార్టీలన్నీ కాంగ్రెస్ గొడుగు కిందకు చేరి బలంగా మారుతాయి. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్ లో టిడిపి, జనసేన కారణంగగా బిజెపి నిలదొక్కుకో గలిగింది. సొంతంగా ఇప్పుడు పోటీ చేసినా ఆ పార్టీకి ఒక్కసీటు కూడా రాదు. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. నిజానికి కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారే మోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్‌ను దెబ్బతీసారు. ఈ క్రమంలో ప్రజలకు మేలు చేసే విధంగా పాలనా తీరు మారాల్సి ఉంది. ప్రంతీయ పార్టీలకయినా, కాంగ్రెస్, బిజెపిలకయినా ఇదే వర్తిస్తుంది. ఇది గమనించని రోజు ఏ పార్టీ అయినా ప్రజాగ్రహానికి గురికాక తప్పదు.




# అన్నపూర్ణ క్యాంటీన్... బిఆర్‌ఎస్ పథకమా ?

### ఇప్పుడు ఇందిర పేరును పెట్టడంలో ఆంతర్యం

### కాంగ్రెస్ తీరుపై సర్వత్రా విమర్శలు

**హైదరాబాద్,జూన్27 :** ప్రజలకు ఏం చేస్తే మేలు జరుగుతుందో అన్న ఆలోచన మాని పేర్లను మార్చే పనిలో పాలకులు పడ్డారు. గతంలో ఎపిలో ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరును వైఎస్ రాజశేఖర్ రెడ్డి యూనివర్సిటీ జగన్ మార్చారు. కడను వైఎస్‌ఆర్‌గా మార్చారు. ఇప్పుడు తెలంగాణలో అవసరం లేకున్నా కొన్న పేర్లు మార్చడంపై ప్రజలు ఛీదరించుకుంటున్నారు. హైదరాబాద్ నగరంలోని రూ.5 అన్నపూర్ణ భోజన కేంద్రాలకు త్వరలోనే కొత్త రూపు రాబోతోంది. జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ ఇటీవల తీసుకున్న కీలక నిర్ణయం మేరకు, ఇవి ఇకపై 'ఇందిరా క్యాంటీన్లు'గా పిలుస్తారు. అన్నపూర్ణ అన్నది ఎంతోమంచి పేరు. దీనిని తొలగించి ఇందిర అని తగిలించడం బుద్ధి తక్కువ పని తప్ప మరోటి కాదు. ఇలా మర్చామని ఎవరూ కోరలేదు. కెబిఆర్ పార్క పేరును మార్చాలని ఎప్పటినుంచో డిమాండ్ ఉంది. దానిని పట్టించుకోలేదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో, ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సమయంలో ఈ భోజన కేంద్రాలు ప్రారంభమయ్యాయి. అప్పటినుంచి 'అన్నపూర్ణ' పేరుతో ప్రజలకు వినియోగంలో ఉన్నాయి. అప్పుడున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే. తర్వాత వచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఈ కేంద్రాల సంఖ్యను విస్తరించినప్పటికీ, పేరును మాత్రం మార్పు చేయలేదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం, ఈ కేంద్రాలకు ఇందిరా గాంధీ పేరిట 'ఇందిరా క్యాంటీన్లు'గా పునర్నామకరణ చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం మధ్యాహ్న భోజనానికి మాత్రమే ఈ కేంద్రాలు సేవలందిస్తున్నాయి. త్వరలోనే ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌ను కూడా రూ.5కే అందించేలా చర్యలు చేపడుతున్నారు. భోజన కేంద్రాల మెనూనూ తిరిగి డిజైన్ చేస్తున్నారు. ప్రతి ప్లేట్‌లో 400 గ్రాముల అన్నం, 120 గ్రాముల సాంబార్, 100 గ్రాముల కూరగాయ కూర, 15 గ్రాముల ఊరగాయను సమతుల్యంగా చేర్చేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇకపై ఈ కేంద్రాలను తాత్కాలిక షెడ్‌ల నుంచి శాశ్వత కట్టడాలుగా మార్చే పనులు చేపట్టనున్నారు. ప్రస్తుతం చాలా కేంద్రాలు తుప్పుపట్టిన షెడ్‌ల్లో, శిథిలావస్థలో ఉన్న గదుల్లో నిర్వహించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ ఒక కమిటీని ఏర్పాటు చేసి నివేదిక తీసుకుంది. అందులో పేర్కొన్న సూచనల ఆధారంగా పునః నిర్మాణ చర్యలు చేపట్టనున్నారు. భవిష్యత్తులో కొత్త క్యాంటీన్లను కూడా ప్రారంభించాలన్న ఆలోచనతో ఉంది. ఇప్పటివరకు ఈ అన్నపూర్ణ కేంద్రాల ద్వారా దాదాపు 10 కోట్ల భోజనాలు పేదలకు అందించినట్లు అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో ఆకలితో ఉన్న ప్రజలకు ఈ క్యాంటీన్లు పెద్ద ఆశ్రయంగా నిలిచినట్లు గుర్తు చేశారు. అయితే హఠాత్తుగా పేరు మార్చాలన్న తీరు మాత్రం విమర్శలకు గురవుతోంది. ఇదో పనికిమాలిన చర్యగానే అందరూ ఖండించాలి.



# జగన్నాథ రథయాత్ర సంబరం

### భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు.. తీరం వెంట సిసి కెమరాలతో పర్యవేక్షణ

**పూరి, జూన్ 27 :** ఒడిశాలోని పూరీలో జగన్నాథ రథయాత్ర అట్టహాసంగా, శోభాయమానంగా ప్రారంభమైంది. ఏటా ఆషాఢ మాసం శుక్ల పక్ష ద్వితీయ తిథి పర్వదినాన జగన్నాథుని రథయాత్రను చేపడతారు. ఈ విశ్వవ్యాప్త భారీ రథయాత్రను వీక్షించేందుకు ఇందులో పాల్గొనేందుకు దేశవిదేశాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. పూరీనగర వీధులన్నీ జై జగన్నాథ్! అనే భక్తుల నినాదాలతో ప్రతిధ్వనించాయి. భారీ జనసందోహం రాకను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. తీర ప్రాంతం వెంబడి విస్తృత స్థాయిలో బలగాలను మోహరించింది. నగరాన్ని హై-సెక్యూరిటీ జోన్‌గా మార్చారు. ఎఐ ఆధారిత నిఘా, రియల్ టైమ్ టెక్నాలజీతో నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సుందరరథంపై కొలువుదీరిన జగన్నాథుడు, ఆయన సోదరుడు బలభద్రుడు, సోదరి దేవి సుభద్రలు గుండిచా ఆలయానికి ఊరేగింపుగా తరలివెళతారు. ఇక్కడ జగన్నాథుడు, బలభద్రుడు, దేవి సుభద్రలు వారం రోజుల పాటు సేదతీరతారు. ఆ తర్వాత బహుదా యాత్ర ద్వారా ప్రధాన ఆలయానికి తిరిగి వస్తారు. కాగా, ఈ భారీ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రభుత్వ యంత్రాంగం అత్యాధునిక భద్రతా ఏర్పాట్లను పూర్తిచేసింది. పదివేలకు పైగా సిబ్బందిని తీరం వెంట మోహరించింది. కీలక ప్రాంతాలలో 275 కంటే ఎక్కువ ఎఐ ఆధారిత సిసి కెమెరాలను అధికారులు ఏర్పాటు చేశారు. భారీ జనసందోహం పాల్గొంటున్నందున్నఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించడానికి ఒడిశా పోలీసులు ఎనిమిది కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు దళాలతో సహా సుమారు 10,000 మంది సిబ్బందిని మోహరించారు. నేషనల్ సెక్యూరిటీ గార్డ్ స్నిపర్ల సాయంతో గ్రాండ్ రోడ్డు వెంబడి రక్షణ బాధ్యతలను చేపట్టారు. తీరప్రాంత భద్రతను కోస్ట్ గార్డ్, భారత నావికాదళం నిర్వహిస్తున్నాయి. భద్రతా కార్యకలాపాలను పర్యవేక్షించడానికి పూరీలో తొలిసారిగా ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఒడిశా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వైబి ఖురానియా మాట్లాడుతూ, రియల్ టైమ్ పర్యవేక్షణ కోసం పట్టణం అంతటా, కోణార్క్‌కు వెళ్లే మార్గాల్లో 275 కి పైగా ఎఐ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసు డ్రోన్లు, బాంబు స్క్వాడ్లు, యాంటీ-సాబోటేజ్ బృందాలు, డాగ్ స్క్వాడ్లు, మెరైన్ పోలీసులు కూడా విస్తృతమైన ఏర్పాట్లలో భాగమయ్యారు. ఉరుములు, ఈదురుగాలులు వీచే అవకాశమున్నందున, భారత వాతావరణ శాఖ పూరీతో సహా అనేక జిల్లాల్లో భక్తులు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. కాగా, రథయాత్రకు ఒక రోజు ముందు వేలాది మంది భక్తులు 'నవయవ్వన దర్శనం' లో పాల్గొన్నారు. దేవతల కళ్లకు రంగులు వేసే 'నేత్రోత్సవం' వీక్షించగలిగారు. రహస్య మందిరంలో15 రోజుల పాటు దేవతలను ఉంచాక ఆచారం ప్రకారం జూన్ 11న భక్తులకు ఈ దర్శనం చేసుకునే అవకాశం లభించింది.

## గుజరాత్ రథయాత్రలో అపశృతి

### జనసమూహం చూసి ఏనుగు బీభత్సం

### జనం పరుగులతో తొక్కిసలాట

నేడు జగన్నాథుడి రథయాత్ర ప్రతి ఏటా ఆషాఢ శుద్ధ విదియ నాడు జరిగే రథయాత్రను దేశ వ్యాప్తంగా భక్తులు ఘనంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఇవాళ పలు ప్రధాన నగరాల్లో జగన్నాథుడి రథయాత్రకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో గుజరాత్‌లో నిర్వహించిన ఈ వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. గుజరాత్‌లోని గోల్‌వాడ వద్ద జగన్నాథుడి రథయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా రథయాత్ర కోసం తీసుకొచ్చిన ఓ ఏనుగు జనసమూహాన్ని చూసి బీభత్సం సృష్టించింది. అదుపుతప్పి జనంపైకి దూసుకెళ్లింది. దీంతో భక్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఏనుగు దాడి నుంచి తప్పించుకునేందుకు ఎక్కడివారు అక్కడ పరుగులు తీశారు. ఈ క్రమంలో అక్కడ తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో పలువురు భక్తులు గాయపడ్డారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు ఆ ఏనుగును అదుపు చేశారు. తొక్కిసలాటలో గాయపడిన భక్తులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.


# కొత్త రూల్స్ ప్రవేశపెట్టిన ఐసీసీ

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) నయా రూల్స్ ప్రవేశపెట్టింది. ఆటను మరింత రసవత్తరంగా మార్చేందుకు ఈ రూల్స్‌ను తీసుకొచ్చింది. వీటిలో కొన్ని రూల్స్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో అమలు కానుండగా.. మరికొన్ని జూలై 2 నుంచి అమలులోకి రానున్నాయి. ఇప్పటికే పరిమిత ఓవర్ల క్రికెట్‌లో స్టాప్ క్లాక్ రూల్‌ను అమలు చేస్తున్నారు. స్లో ఓవర్ రేట్‌ను కట్టడి చేసేందుకు ఐసీసీ ఈ రూల్ తీసుకొచ్చింది. ఈ రూల్ ప్రకారం ఓవర్ ముగిసిన తర్వాత మరో ఓవర్‌ను 60 సెకన్లలో మొదలుపెట్టాల్సి ఉంటుంది. తాజాగా టెస్ట్ క్రికెట్‌లోనూ ఈ స్టాప్ క్లాక్ రూల్‌ను ఐసీసీ ప్రవేశపెట్టింది. ఈ రూల్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27తోనే అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. ఈ రూల్ ఉల్లంఘిస్తే అంపైర్లు రెండు సార్లు వార్నింగ్ ఇస్తారు. మూడో సారి కూడా రిపీట్ అయితే ఐదు పరుగులు పెనాల్టీగా విధిస్తారు. బ్యాటింగ్ జట్టుకు అదనంగా 5 పరుగులు ఇస్తారు. అదే సమయంలో బౌలింగ్ జట్టు నుంచి 5 పరుగులను కట్ చేస్తారు. అయితే ప్రతీ 80 ఓవర్ల తర్వాత ఈ రూల్ రీస్టార్ట్ అవుతుంది. వన్డే, టీ20ల్లో ఈ రూల్ 2024 జూన్ నుంచే అమలు చేస్తున్నారు. ప్రస్తుతం వన్డే క్రికెట్‌లో రెండు బంతులు వాడుతున్నారు. ఇన్నింగ్స్ ప్రారంభం నుంచి 50 ఓవర్ల వరకు రెండు బంతులు ఉపయోగిస్తున్నారు. ఐసీసీ సవరించిన రూల్ ప్రకారం 34 ఓవర్ల వరకే రెండు కొత్త బంతులు వాడాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఈ రెండు బంతుల్లో నుంచి ఒక్క బంతిని మాత్రమే ఉపయోగించాలి. బంతుల ఆకారం దెబ్బతినకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. అనివార్య కారణాలతో మ్యాచ్ 35 ఓవర్లు లేదా అంతకు లోపే కుదించితే ఒక్క బంతితోనే ఆడాల్సి ఉంటుంది. ఈ రూల్ జులై 2న జరగనున్న శ్రీలంక- బంగ్లాదేశ్ మ్యాచ్?తో అమల్లోకి రానుంది. బౌండరీ లైన్‌పై ఫీల్డర్లు చేసే క్యాచ్ విన్యాసాలపై ఐసీసీ ఆంక్షలు విధించింది. ముఖ్యంగా ఫీల్డర్ బంతిని క్యాచ్ పట్టి.. ఆ తర్వాత సమన్వయం కోల్పోయి బౌండరీ లైన్ దాటినప్పుడు బంతిని గాల్లోకి విసిరేసి మళ్లీ అందుకోవడం చేస్తుంటారు. గతంలో బౌండరీ లైన్‌పై నేలకు తాకకుండా బంతిని ఎన్నిసార్లు పట్టుకున్నా అనుమతించేవారు. కానీ ఇక నుంచి బౌండరీ లైన్ ధాటరంటే.. మళ్లీ లోపలికి వచ్చి మాత్రమే బంతిని పట్టుకోవాలి. బయట మరోసారి బంతిని అందుకునేందుకు అవకాశం లేదు. అలా అందుకుంటే సిక్సర్‌గానే పరిగణిస్తారు. ఒకే ప్రయత్నంలో బంతిని లోపలికి వేసి వచ్చి క్యాచ్ అందుకోవాలి. కరోనా సమయంలో బంతికి సెలైవా(ఉమ్మి) రాయడాన్ని ఐసీసీ నిషేధించింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఈ నిషేధాన్ని ఎత్తివేసినా.. అంతర్జాతీయ క్రికెట్‌లో కొనసాగుతోంది. అయితే బౌలింగ్ టీమ్ బంతి మార్పు కోసం ఉద్దేశపూర్వకంగా ఉమ్మి రాసినా.. మార్చడం తప్పనిసరి కాదు. బంతి మార్పు అనేది అంపైర్ల తుది నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. ఉద్దేశపూర్వకంగా షార్ట్ రన్ తీస్తే.. ప్రస్తుతం ఉన్న ఐదు పరుగుల పెనాల్టీ రూల్ కొనసాగుతుంది. అయితే, ఇప్పుడు బౌలింగ్ జట్టు తదుపరి డెలివరీకి ఏ బ్యాటర్ స్ట్రైక్‌లో ఉండాలో ఎంచుకోవచ్చు. వ్యూహాత్మకంగా షార్ట్ రన్స్ తీసుకోవడాన్ని నిరోధించేందుకు ఐసీసీ ఈ రూల్ తీసుకొచ్చింది. ప్రస్తుతం నో బాల్‌కు ఫీల్డర్ క్యాచ్ పడితే.. క్యాచ్ సరిగ్గా పట్టారా లేదా? అనేది పరిశీలించేవారు కాదు. కానీ ఇకపై నోబాల్ క్యాచ్‌లను కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తారు. క్యాచ్ సరిగ్గా పడితే నోబాల్ ద్వారా వచ్చే ఒక్క పరుగు మాత్రమే ఇస్తారు. ఒకవేళ క్యాచ్ సరిగ్గా పట్టకపోతే.. బ్యాటింగ్ జట్టు ఎన్ని పరుగులు తీస్తే అన్ని పరుగులతో పాటు నోబాల్ రన్ కూడా కలుపుతారు. ఎల్బీడబ్ల్యూ వికెట్ల విషయంలో ఖచ్చితమైన డీఆర్ఎస్



నిర్ణయాల కోసం స్టంప్స్, బెయిల్స్ లైన్‌ను వికెట్ జోన్‌గా పరిగణిస్తారు. ఇది ఎల్బీడబ్ల్యూ నిర్ణయాల్లో ఖచ్చితత్వం తీసుకురానుంది. గతంలో ఎల్బీడబ్ల్యూ నిర్ణయాల కోసం డీఆర్ఎస్‌లో 'వికెట్ జోన్'అనేది స్టంప్స్ కొత్త ఊహాత్మ ప్రాంతాన్ని కలిగే ఉండేది. ఇది బంతి స్టంప్స్‌కు తగిలినట్లు సాంకేతికంగా చూపించినా.. 50 శాతం కంటే తక్కువగా స్టంప్స్‌కు తగిలితే అంపైర్ కాల్ కింద బ్యాటర్‌కు నాటౌట్ ఇచ్చేవారు. ఇప్పుడు వికెట్ జోన్ అనేది స్టంప్స్ మరియు బెయిల్స్ యొక్క అసలు భౌతిక అవుట్‌లైన్‌గా ఉంటుంది. కొత్త వైడ్ బాల్ రూల్ ప్రకారం.. బౌలర్ బంతిని వేసే సమయంలో బ్యాటర్ కాళ్ల స్థానాన్ని పరిగణలోకి తీసుకుంటారు. ఆ తర్వాత బ్యాటర్ కదిలినా ఈ స్థానాన్ని పరిగణలోకి తీసుకొనే వైడ్‌పై నిర్ణయం తీసుకుంటారు. కంకషన్ రిప్లేస్‌మెంట్ రూల్స్‌ను కూడా ఐసీసీ మార్చింది. మ్యాచ్‌కు ముందే కంకషన్ సబ్‌స్టిట్యూట్ లిస్ట్ ఇవ్వాలి. ఒక ఆటగాడు కంకషన్ గాయానికి గురై జట్టుకు దూరమైతే.. అతను మరో మ్యాచ్ ఆడేందుకు కనీసం ఏడు రోజుల విశ్రాంతి తీసుకోవాలి. ఆటగాళ్ల భద్రత, శ్రేయస్సు కోసం ఈ మార్పు చేశారు. అక్టోబర్ 2025 నుంచి ఆరు నెలల పాటు ప్రయోగాత్మకంగా ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ఇంజ్యూరీ రిప్లేస్‌మెంట్ రూల్ అమలు చేయనున్నారు. ఈ రూల్ ప్రకారం మ్యాచ్ ప్రారంభమైన తర్వాత మైదానంలో తీవ్రమైన గాయానికి గురైన ఆటగాడి స్థానంలో లైక్-ఫర్ లైక్ ఆటగాడితో భర్తీ చేయవచ్చు.

# కేఎల్ రాహుల్ కమిట్మెంట్ అమోఘం..



భారత దిగ్గజ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రెడ్ బాల్ ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో కేఎల్ రాహుల్ జట్టులో సీనియర్ మోస్ట్ బ్యాటర్ గా నిలిచాడు. తొలి టెస్టులో సీనియర్ గా తన టెంపర్ మెంట్ ను చూపించాడు. ఫస్ట్ ఇన్నింగ్స్ లో 42 పరుగులు చేసిన రాహుల్, రెండో టెస్టులో అద్భుత సెంచరీతో (137 రన్స్)తో అదరగొట్టాడు. అయితే ఇటీవలే బిడ్డకు తండ్రి అయిన రాహుల్.. ఇంగ్లాండ్ టూర్ ను స్కిప్ చేయకుండా, తన కమిట్మెంట్ ను చూపించాడు. ఈ మ్యాచ్ లో సీనియర్ ప్లేయర్ గా తన విలువేంటో చాటి చెప్పాడు. తాజాగా అతనిపై మాజీ క్రికెటర్, ఢిల్లీ క్యాపిటల్స్ కోచ్ హేమంగ్ బదానీ ప్రశంసలు కురిపించాడు. కమిట్మెంట్ విషయంలో రాహుల్ అద్భుతమైన వ్యక్తని పేర్కొన్నాడు. నిజానికి గత మార్చిలోనే రాహుల్ ఒక బిడ్డకు తండ్రి అయ్యాడని, ఐపీఎల్ ఆడుతూ, ఆ తర్వాత ఇంగ్లాండ్ టూర్ కు ముందుగానే వచ్చాడని బదానీ పేర్కొన్నాడు. ఇంగ్లాండ్ తో మ్యాచ్ కు ముందు ఇంట్రా స్క్వాడ్ మధ్య జరిగిన గేమ్ లో నూ పార్టిసిపేట్ చేశాడని తెలిపాడు. కావాలనుకుంటే సీనియర్ ప్లేయర్ గా ఈ మ్యాచ్ ను స్కిప్ చేసి, నేరుగా తొలి టెస్టులోనే ఆడేవాడని, అయితే కమిట్మెంట్ తోనే తను జట్టుతో పాటే వచ్చాడని తెలిపాడు. ఇక గతేడాది బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో ఓపెనర్ గా ఆడి సత్తా చాటినప్పటి నుంచి, రాహుల్ ఇదే స్థానంలో ఆడుతున్నాడు. ఇప్పటివరకు తన బ్యాటింగ్ ఆర్డర్ పై స్పష్టత లేదు. అయితే రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించడంతో తనకెంతో ఇష్టమైన ఓపెనింగ్ పొజిషన్ ను తను అస్వాదిస్తున్నాడు. ప్రస్తుత జట్టు యువరక్తంతో నిండి ఉందని, సీనియర్ ప్లేయర గా రాహుల్ వారికి మార్గదర్శకం చేస్తున్నాడని బదాని పేర్కొన్నాడు. కరుణ్ నాయర్ తప్ప మిగతా బ్యాటర్లు 30వ పడిలోపలే ఉన్నారని, ఇంగ్లాండ్ లో రాణించేందుకు అవసరమైన సలహాలు సూచనలు, మెళకువలు వారికి రాహుల్ నేర్పిస్తున్నట్లు చెప్పాడు. ముఖ్యంగా యశస్వి జైస్వాల్, కెప్టెన్ శుభమాన్ గిల్, నితీశ్ రెడ్డి, సాయి సుదర్శన్ లాంటి వారికి అందుబాటులో ఉంటూ, వారికి అవసరమైన గైడెన్స్ ఇస్తున్నాడని తెలిపాడు. మరోవైపు ఈ పర్యటనలో తొలి టెస్టులో రాహుల్ రాణించడంపై బదానీ ఆనందం వ్యక్తం చేశాడు. ఇక గతంలోనూ ఇక్కడ ఆడిన అనుభవం ఉన్న రాహుల్ మరింతగా రాణిస్తాడని విశ్వాసం వ్యక్తం చేశాడు. గతేడాది సినీ నటుడు సునీల్ షెట్టి కూతురు, మాజీ హీరోయిన్ ఆతియా షెట్టిని రాహుల్ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే.

# అండర్-19 వన్డే సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ విధ్వంసం



ఇంగ్లాండ్‌తో జరుగుతోన్న అండర్-19 వన్డే సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ విధ్వంసం సృష్టించాడు. తన జట్టు కెప్టెన్ ఆయుష్ మాత్రేతో కలిసి అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. అండర్ 19 వన్డే సిరీస్‌లో భారత్ తరపున వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మాత్రే ఓపెనింగ్ దిగారు. పరుగుల వరద పారించి.. ఇంగ్లాండ్‌పై తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. జూన్ 27న హోవ్‌లో భారత్, ఇంగ్లాండ్ అండర్ 19 జట్ల మధ్య తొలి వన్డే మ్యాచ్ జరగనుంది. దీనికి ముందు వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మాత్రేతో కలిసి 3 మ్యాచ్‌ల్లో ఓపెనింగ్ పార్టనర్‌షిప్ దిగాడు. ఆ 3 మ్యాచ్‌ల్లో, వారిద్దరూ కలిసి 81 బంతుల్లో 123 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ సమయంలో వారిద్దరూ కలిసి 25 బౌండరీలు కొట్టారు. అందులో 5 సిక్సర్లు, 8 ఫోర్లు వైభవ్ సూర్యవంశీ.. 12 ఫోర్లు ఆయుష్ మాత్రే బాదాడు. ఇప్పటివరకు మూడు %ఖ19 వాణ×%లలో తన కెప్టెన్‌తో కలిసి 123 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పిన వైభవ్ సూర్యవంశీ.. మొత్తంగా 5 సిక్సర్లు, 20 ఫోర్లతో ఇంగ్లాండ్‌కు సవాల్ విసిరారు. హోవ్‌లో జరగనున్న %వాణ×% భారత అండర్ 19 జట్టు తరపున వైభవ్, ఆయుష్ ఓపెనింగ్ నాలుగోసారి దిగబోతున్నారు. అంతకుముందు వీరిద్దరూ కలిసి ఓపెనింగ్ చేసిన మూడు మ్యాచ్‌లు బంగ్లాదేశ్, పాకిస్తాన్, శ్రీలంకలతో జరిగాయి. ఇంగ్లాండ్ %ఖ%19 జట్టుతో ప్రారంభం కానున్న సిరీస్ అనేక విధాలుగా ప్రత్యేకమైనదని చెప్పాలి. కుడిచేతి వాటం ఆయుష్ మాత్రే, ఎడమచేతి వాటం వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ ఈసారి వీక్షకులను ఆకట్టుకుంటుంది అనడంలో సందేహం లేదు.

# త్వరలోనే టీమిండియా ఆసీస్ పర్యటన

## రోహిత్ ,కోహ్లీలు జట్టులో చేరే అవకాశం



ప్రతిష్ఠాత్మక టీ 20 ప్రపంచకప్ కు ముందు భారత జట్టు ఎక్కువగా టీ20లు, వన్డేలు ఆడడంపైనే దృష్టి సారించింది. ఈ క్రమంలోనే టీమిండియా ఆస్ట్రేలియాలోనూ పర్యటించనుంది. అక్కడ ఆతిథ్య జట్టుతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్, ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడుతుంది. వన్డే సిరీస్ అక్టోబర్ 19, 2025న పెర్త్ నుండి ప్రారంభమై అక్టోబర్ 25న సిడ్నీలో ముగుస్తుంది. ఆశ్చర్యకరంగా ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా వన్డే, టీ20 సిరీస్‌ల అన్ని మ్యాచ్‌ల టిక్కెట్లు అమ్ముడయ్యాయని వార్తలు వస్తున్నాయి. బహుశా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా వన్డే సిరీస్‌లో ఆడనుండడం దీనికి కారణం కావొచ్చు. వన్డే సిరీస్..

తొలి వన్డే: అక్టోబర్ 19 - పెర్త్ స్టేడియం
రెండో వన్డే: అక్టోబర్ 23 - అడిలైడ్ ఓవల్
మూడో వన్డే: అక్టోబర్ 25 -సిడ్నీ క్రికెట్ స్టేడియం

వన్డే సిరీస్ తర్వాత, రెండు జట్లు ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడతాయి, ఇది అక్టోబర్ 29న కాన్‌బెర్రాలో ప్రారంభమై నవంబర్ 8న బ్రిస్బేన్‌లో ముగుస్తుంది. టీ20 ఫార్మాట్‌లో జరిగే ఈ సిరీస్, రాబోయే టీ20 ప్రపంచ కప్‌కు సన్నద్ధమయ్యేందుకు మంచి అవకాశం.

**టీ20 సిరీస్.**

తొలి టీ20: అక్టోబర్ 29 - కాన్‌బెర్రా
రెండో టీ20: అక్టోబర్ 31 - మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్
మూడో టీ20: నవంబర్ 2 - హోబార్ట్
నాలుగో టీ20: నవంబర్ 6 - గోల్డ్ కోస్ స్టేడియం
ఐదో టీ20: నవంబర్ 8 - గబ్బా క్రికెట్ స్టేడియం

**కోహ్లీ-రోహిత్ ల కోసం..**

అక్టోబర్-నవంబర్ నెలల్లో జరగనున్న ఇండియా-ఆస్ట్రేలియా వన్డే సిరీస్ కోసం క్రికెట్ అభిమానులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారని క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. "సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే వన్డే, కాన్‌బెర్రాలోని టీ20ఐ టిక్కెట్లు నాలుగు నెలల ముందుగానే అమ్ముడయ్యాయి. ఇది ఈ మ్యాచ్‌లకు అధిక డిమాండ్‌ను సూచిస్తోంది. ఈ మ్యాచ్‌లు మాత్రమే కాకుండా, ఎంసిజిలో జరిగే టీ20 , గబ్బాలో జరిగే టీ20ఐలకు కూడా అధిక డిమాండ్ ఉంది" అని క్రికెట్ ఆస్ట్రేలియా ఒక ప్రకటనలో తెలిపింది.

# వచ్చే నెలలోనే భారత్- పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్




పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ విజయవంతంగా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. ఈ మిషన్?తో భారత్ త్రివిధ దళాలు పాకిస్థాన్?పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించాయి. అయితే ఆర్మీ ఉన్నతాధికారుల చర్చల అనంతరం ఇరు దేశాలు కాల్పుల విరమణకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇక భారత్- పాకిస్థాన్ మరోసారి సమరానికి సై అంటే సై అనేందుకు సిద్ధమవుతున్నాయి. అయితే పాకిస్థాన్?తో పోటీ ఈసారి బార్డర్?లో కాదు. క్రికెట్ మైదానంలో. అవును, 'ఆపరేషన్ సిందూర్' తర్వాత దాయది పాకిస్థాన్?తో క్రికెట్ మ్యాచ్ ఆడేందుకు భారత్ రెడీ అవుతోంది. వచ్చే నెలలోనే భారత్-పాకిస్థాన్ మ్యాచ్ ఉంది. మరి ఈ మ్యాచ్ ఎక్కడ? ఎవరెవరు ఈ మ్యాచ్?లో ఆడనున్నారు?

వరల్డ్? ఛాంపియన్?షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నమెంట్? రెండో ఎడిషన్ జూలై 18న ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో భారత లెజెండ్స్? జట్టు పాల్గొననుంది. ఈ టోర్నీలో భారత్?కు యువరాజ్ సింగ్ నాయకత్వం వహించనున్నాడు. ఇందులో భాగంగా జూలై 20న భారత్ లెజెండ్స్- పాకిస్థాన్ లెజెండ్స్ జట్లు పోటీ పడనున్నాయి. ఇంగ్లాండ్?లోని ఎడ్జ్?బాస్టన్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. టీమ్ఇండియా లెజెండ్స్? పాక్?తో పాటు సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, వెస్టిండీస్?తో తలపడనుంది. కాగా, ఈ టోర్నీలో ఆరు జట్లు తలపడనున్నాయి. భారత్, పాకిస్థాన్?తోపాటు సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, వెస్టిండీస్ జట్లు వరల్డ్? ఛాంపియన్?షిప్ ఆఫ్ లెజెండ్స్?లో ఆడనున్నాయి. అయితే అంతర్జాతీయ క్రికెట్? నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన ఆటగాళ్లు మాత్రమే ఇందులో ఆడేందుకు అవకాశం ఉంటుంది. ఈ లెజెండ్స్ టోర్నమెంట్?ను 2024లో ప్రవేశపెట్టారు. దీని తొలి ఎడిషన్?లో భారత్ లెజెండ్స్ జట్టు విజేతగా నిలిచింది. దీనికి ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభించింది. తొలి సీజన్? ఫైనల్?లో భారత్- పాకిస్థాన్ తలపడ్డాయి. ఈ మ్యాచ్?లో పాక్?పై నెగ్గిన టీమ్ఇండియా లెజెండ్స్ జట్టు ఛాంపియన్?గా నిలిచింది.

**టీమ్ఇండియా జట్టు :** యువరాజ్ సింగ్ (కెప్టెన్), సురేశ్ రైనా, రాబిన్ ఉతప్ప, మహ్మద్ కైఫ్, ఇర్ఫాన్ పఠాన్, పార్థివ్ పటేల్, వినయ్ కుమార్, హర్భజన్ సింగ్, ప్రజ్ఞాన్ ఓజా, యూసుఫ్ పఠాన్, నమన్ ఓజా, మునాఫ్ పటేల్, ఆర్పీ సింగ్, అశోక్ దిండా

**పాకిస్థాన్ లెజెండ్స్ జట్టు :** యూనిస్ ఖాన్ (కెప్టెన్), షాహిద్ అఫ్రిది, షోయబ్ మాలిక్, మిస్బా ఉల్ హక్, ఇమ్రాన్ నజీర్, మహ్మద్ హఫీజ్, కమ్రాన్ అక్మల్, సల్మాన్ బట్, అబ్దుల్ రజాక్, వాహబ్ రియాజ్, అహ్మద్, అమీర్ సోహైల్ తన్వీర్, ఉమ్రేద్ అజ్మల్



## సమంత స్టన్నింగ్ లుక్‌కి ఫ్యాషన్ ప్రపంచం ఫిదా!

టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి సమంత తాజాగా ఓ స్టన్నింగ్ లుక్‌తో సోషల్ మీడియాను షేక్ చేసింది. %+ఈ% పవర్ లిస్ట్ 2025 ఈవెంట్‌కు హాజరైన సందర్భంలో ఆమె ధరించిన నెట్ డిజైన్ హై స్లిట్ గౌన్ లుక్‌కి నెటిజన్లు పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. బ్లాక్ కాంబినేషన్‌లో మెరిసిన ఈ డ్రెస్‌కు మ్యాచింగ్ మేకప్, స్ట్రెయిట్ హెయిర్ స్టైల్ తో తన యాటిట్యూడ్‌ను మరింతగా హైలైట్ చేసింది. ఈ ఫొటోషూట్‌లో సమంత అటిట్యూడ్, కాన్ఫిడెన్స్, స్టైల్ అన్నీ కలిపి ఫ్యాషన్ మ్యాగజైన్ కవర్‌కి సూట్ అయ్యేలా ఉన్నాయి. ఆమె ఈ లుక్‌లో కేవలం గ్లామర్‌తోనే కాదు, తనలో ఉన్న స్ట్రాంగ్ వైబ్ ని చూపించగలిగింది. నెట్ మెష్ డిజైన్‌తో ఉన్న ఈ డ్రస్సుకు స్లిట్ కట్ ఆకర్షణీయంగా ఉండి, సామంత యొక్క బోల్డ్ లుక్‌కు మరింత అందాన్ని తెచ్చిపెట్టింది. ఈ ఫొటోలు చూసిన అభిమానులు "ఈ లుక్‌తోనే మళ్లీ ట్రెండ్ లోకి వచ్చేసింది" అంటూ కామెంట్లు పెడుతున్నారు.

## ప్రియాంక చోప్రా పోటీగా భావించేది

ప్రియాంక చోప్రా లో తనకు నచ్చిన విషయమేమీ లేదన్నారు మాజీ ప్రపంచ సుందరి యుక్తా ముఖి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె ప్రియాంక చోప్రాపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రియాంక చోప్రా అందాల పోటీల్లో పాల్గొన్న టైమ్ లో తన సలహాలు, సూచనలు తీసుకుందని, అప్పుడే ఆమెతో పరిచయం ఏర్పడిందని యుక్తా ముఖి తెలిపారు. 1999లో యుక్తా ముఖి ప్రపంచ సుందరిగా గెలవగా, ఆ తర్వాతి సంవత్సరంలో ప్రియాంక చోప్రా అందాల పోటీల్లో పాల్గొన్నారు. ప్రియాంక కూడా ప్రపంచ సుందరిగా గెలిచారు. మిస్ వరల్డ్ పోటీలకు రెడీ అయ్యే క్రమంలో ప్రియాంక తనను సంప్రదించిందని, ప్రియాంక తన జూనియర్ అని, తన నుంచి పలు విషయాలను అడిగి తెలుసుకుందని, ప్రియాంక పేరెంట్స్ కూడా తన కుటుంబ సభ్యులతో మాట్లాడి కాంపిటీషన్ కు సంబంధించిన పలు విషయాలను అడిగి తెలుసుకున్నారని యుక్తా తెలిపారు. ప్రియాంక తనను ఓ పోటీలా చూసేదని, తన వల్ల ఆమె ఫేమ్ కు డేంజర్ అని భయపడిందని, ఆమెలో తనకు నచ్చిన విషయాలంటూ ఏమీ లేవని, ఇంకా చెప్పాలంటే అసలు ఈ టైమ్ లో ప్రియాంక గురించి తనను అడగటం కరెక్ట్ కాదని యుక్తా ముఖి అభిప్రాయపడ్డారు. తన సీనియర్ అయిన జూహీ చావ్లా తాను ప్రపంచ సుందరి కిరీటం గెలిచాక మాట్లాడారని, చాలా అందంగా, ఎత్తుగా ఉన్నానని తనను మెచ్చుకున్నారని చెప్పారు. ఐశ్వర్యారాయ్, సుస్మితా తనతో చాలా బాగా మాట్లాడేవారని, వారెవరూ తనను పోటీగా చూడకుండా ఎంతో మర్యాదగా మాట్లాడేవారని ఆమె వెల్లడించారు. మిస్ వరల్డ్ గా గెలిచాక యుక్తా ముఖి సినీ ఇండస్ట్రీలోకి వచ్చి పలు బాలీవుడ్ సినిమాల్లో నటించారు. నటిగా ఆమె ఎన్నో సినిమాల్లో నటించినప్పటికీ అందరికీ వచ్చినట్టు ఆమెకు తగిన ఫేమ్ మాత్రం రాలేదు.





## గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి

### రష్మిక కొత్త పాత్రలో మైసా మూవీ



'కుబేర'తో తాజాగా విజయాన్ని సొంతం చేసుకున్న రష్మిక ఇప్పుడు మరో ఆసక్తికర ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. 'మైసా' అనే సినిమాతో రానున్నారు. రవీంద్ర పూలే దీనికి దర్శకత్వం వహించనున్నారు. ఐదు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ఇది విడుదల కానుంది. టైటిల్ పోస్ట్‌లో రష్మిక భయంకరమైన అవతారంలో కనిపించి ఆసక్తి పెంచారు. ఈ చిత్రాన్ని అన్‌ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తోంది. 'ధైర్యం ఆమె బలం. సంకల్పంలో లేదు కనికరం.. ఆమె గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి'..! అంటూ నిర్మాణసంస్థ పోస్టర్ షేర్ చేసింది. ఇందులో రష్మిక వారియర్‌గా కనిపించనున్నట్లు పోస్టర్ చూస్తే అర్థమవుతోంది. 'నేను ఎప్పుడూ కొత్తది, భిన్నమైనది, ఉత్తేజకరమైన చిత్రాలకు ప్రాధాన్యమిస్తాను. 'మైసా' అలాంటి వాటిలో ఒకటి. నేను ఇంతకు ముందెప్పుడూ పోషించని పాత్ర. ఎప్పుడూ అడుగుపెట్టని ప్రపంచం. ఇప్పటి వరకూ చేయని వెర్షన్. ఈ సినిమాను మీ ముందుకు తీసుకురావడానికి ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాను. ఇది ఆరంభం మాత్రమే..' అంటూ రష్మిక ఈ సినిమా వివరాలు పంచుకున్నారు. ఇటీవల కాలంలో రష్మిక నటించిన సినిమాల్లో 'సికందర్' మినహా మిగిలినవన్నీ బ్లాక్ బస్టర్‌గా నిలిచాయి. కుబేర కూడా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ప్రస్తుతం ఆమె లైనప్ ఆసక్తికరంగా ఉంది. రాహుల్ రవీంద్రన్ తెరకెక్కిస్తున్న నాయికా ప్రాధాన్య చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'లో నటిస్తున్నారు. అలాగే, బాలీవుడ్ కథానాయకుడు ఆయుష్మాన్ ఖురానాకు జంటగా 'థామా'తో పలకరించనున్నారు. దీనికి ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నారు. అతీంద్రియ శక్తులతో కూడిన ఓ రొమాంటిక్ చిత్రంగా ఇది రూపొందుతోంది. ఇప్పుడు 'మైసా'ను ప్రకటించారు. వీటి తర్వాత భారీ విజయాన్ని సొంతం చేసుకున్న 'పుష్ప2'కు సీక్వెల్లోనూ ఈ బ్యూటీ నటించనున్నారు.

## భక్తిరసాన్ని పంచిన కన్నప్ప

### నటీనటులంతా బాగా మెప్పించిన చిత్రం

మంచు విష్ణు కలల ప్రాజెక్ట్‌గా భారీ తారాగణంతో రూపొందిన...సినీ ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూసిన 'కన్నప్ప' చిత్రం ఎట్టకేలకు థియేటర్‌లో విడుదలైంది. అలనాటి కృష్ణంరాజు 'భక్తకన్నప్ప'కు విష్ణు 'కన్నప్ప'లో ఉన్న కొత్తదనం ఏమిటి... ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్ తదితర నటీనటుల అతిథి పాత్రలు సినిమాకు ఎలాంటి అదనపు బలాన్ని ఇచ్చాయన్న ఆసక్తి ఆదినుంచి ప్రేక్షకుల్లో ఉంది. మహాకవి ధూర్జటి రాసిన కథ ఆధారంగా ఈ సినిమా రూపుదిద్దుకుంది. అడవిలో ఓ చిన్న గూడెంలో పుట్టి పెరిగిన తిన్నడు (మంచు విష్ణు) చిన్నప్పుడే తల్లి చనిపోవడంతో అన్నీ తానై పెంచుతాడు తండ్రి నాథనాథుడు (శరత్‌కుమార్). తిన్నడు తన చిన్ననాట జరిగిన ఓ సంఘటనతో నాస్తికుడిగా మారిపోతాడు. దేవుడు లేడని నమ్ముతుంటాడు. విలు విద్యలో తిరుగులేని తిన్నడు తానుండే గూడెంతోపాటు, చుట్టుపక్కల గూడేలకు ఏ ఆపద వచ్చినా ముందుంటాడు. ఆ గూడేల్లో అనాదిగా ఓ ఆనవాయితీ ఉంటుంది. ఆపద వచ్చిన ప్రతిసారీ అందరూ క్షేమంగా ఉండాలని అక్కడ వెలసిన అమ్మవారికి ఒకరిని బలి ఇస్తుంటారు. దీన్ని తీవ్రంగా వ్యతిరేకించి గూడెం నుంచి బహిష్కరణకి గురవుతాడు తిన్నడు. మనసిచ్చిన నెమలి (ప్రీతి ముకుందన్) అతని వెంట నడుస్తుంది. అలా నాస్తికుడిగా వెళ్లిన తిన్నడు, గొప్ప శివ భక్తుడిగా ఎలా మారిపోయాడు? తిన్నడు అలా మారిపోవడానికి కారకుడైన రుద్ర ఎవరు? తిన్నడు భక్తుడిగా మారిపోయాక తన శివయ్య కోసం ఏం త్యాగం చేశాడు? అతనికి భక్త కన్నప్పగా పేరు రావడం వెనక కథేమిటి? పార్వతీదేవి శ్రీకాళహస్తిలో జ్ఞాన ప్రసూనాంబికగా ఎలా వెలసింది?ఎవరి చూపు పడనీయకుండా వాయులింగాన్ని కాపాడుకుంటూ వస్తున్న మహాదేవశాస్త్రి (మోహన్‌బాబు)ఎవరు?తదితర విషయాల్ని హృద్యంగా చిత్రీకరించారు. నేటి తరానికి అర్థమయ్యే రీతిలో కన్నప్పను తెరకెక్కించారు. భక్త కన్నప్ప జీవిత కథ చాలామందికి తెలిసిందే. ఇదివరకే తెరకెక్కి, విజయాన్ని అందుకున్న గొప్ప కథ. భక్తి, భావోద్వేగాలే



ఇందులో కీలకం. కన్నప్ప జీవితంలోని భక్తి సారాన్ని తెరపైకి తీసుకురావడంలో ఈ చిత్రం విజయవంత మైంది. ఈ తరాన్ని ఆకట్టుకునేలా బలమైన సాంకేతిక హంగులు, అడుగడుగునా ఆకర్షించే తారాగణంతో ఈ సినిమాని తీర్చిదిద్దారు. ప్రథమార్ధం సినిమా తిన్నడులోని వీరుడిని ఆవిష్కరించగా, ద్వితీయార్ధం అతనిలోని భక్తుడిని తెరపై చూపించింది. ముఖ్యంగా సెకండాఫ్ ఈ సినిమాని మరో స్థాయిలో నిలబెడుతూ, భక్త కన్నప్ప జీవితకథకి పూర్తిగా న్యాయం చేసింది. తిన్నడు బాల్యంతో అసలు కథ మొదలవుతుంది. చిన్నప్పటి తిన్నడుగా మంచు విష్ణు తనయుడు అవ్రామ్ తెరపై సందడి చేశారు. శ్రీకాళహస్తి పురాణాన్ని చెప్పే పాటలో మంచు విష్ణు కుమార్తెలు కనిపిస్తారు. గూడెంలో తిన్నడు జీవితం, అతని సాహసాలు, నెమలితో ప్రేమాయణం, మధ్యమధ్యలో పార్వతీ పరమేశ్వరుల ముచ్చట్లతో ప్రథమార్ధం సాగిపోతుంది. విరామానికి ముందు సన్నివేశాలు సినిమాని ఆసక్తికరంగా మార్చేశాయి. తిన్నడుకీ, ద్వాపరయుగానికీ మధ్య సంబంధాన్ని ఆవిష్కరించే సన్నివేశాలు, కిరాతుడిగా మోహన్‌లాల్ పాత్ర పరిచయం ద్వితీయార్ధంపై ఆసక్తిని పెంచుతాయి. ద్వాపరయుగంలో తిన్నడు, కిరాతుడు ఎవరనే సన్నివేశాలు మొదలుకొని వాయులింగం చుట్టూ తిరిగే ఎపిసోడ్.. తిన్నడు, అతని తండ్రి నేపథ్యంలో వచ్చే భావోద్వేగ సన్నివేశాలు, తన తండ్రిని చంపిన శత్రువుపై తిన్నడు చేసిన యుద్ధం... ఇలా ప్రతిదీ ఆసక్తికరమే. ఇదంతా ఒక ఎత్తయితే, ప్రభాస్ వచ్చాక సినిమా మరో ఎత్తు. తిన్నడు భక్తుడిగా మారిపోయే కీలకమైన ఆ సన్నివేశాలు సినిమాపై గొప్ప ప్రభావం చూపిస్తాయి. ప్రభాస్‌కీ విష్ణుకీ మధ్య సంభాషణలు చాలా బాగుంటాయి. ప్రభాస్ ప్రశాంతంగా కనిపిస్తూనే రుద్ర పాత్రతో కట్టిపడేస్తాడు. విష్ణు కూడా లీనమై నటించారు. ఇక పతాక సన్నివేశాలు కథలోని అసలు సిసలు భక్తి కోణాన్ని ఆవిష్కరిస్తాయి. బలమైన తారాగణం ఉన్న ఈ సినిమాలో ప్రతి పాత్ర కీలకం కావడంతో ప్రతి ఒక్కరూ ఆయా పాత్రలపై బలమైన ప్రభావం చూపించారు. తిన్నడుగా తనలోని వీరత్వాన్ని చూపించిన మంచు విష్ణు.. భక్తుడిగా మారాక మరింత ఎమోషన్ పంచారు. ఆయన పలికిన సంభాషణలు, ప్రదర్శించిన హావభావాలు మెప్పిస్తాయి. పతాక సన్నివేశాల్లో ఆయన నటన గొప్ప భావోద్వేగాల్ని పండించింది. ప్రభాస్ రాకతో ఈ సినిమా మ-రోస్థాయికి వెళుతుంది.కేవలం సంభాషణ లతోనే ఆయన విజిల్స్ కొట్టిస్తారు. రుద్ర పాత్ర ప్రభావం అలాంటిది. శివపార్వతుల్లా అక్షయ్ కుమార్, కాజల్ కనిపిస్తారు. మోహన్‌బాబు, మోహన్‌లాల్ అతిథి పాత్రల్లా కాసేపే మెరిసినా సినిమాపై గొప్ప ప్రభావం చూపిస్తారు. శరత్‌కుమార్ పాత్ర, నటన ఆకట్టుకుంటుంది. ప్రీతి ముకుందన్ నెమలి పాత్రలో ఆమె అందంతోనూ కట్టిపడేస్తుంది. పాటలతో అందరి దృష్టినీ ఆకర్షించింది. ముఖేష్‌రుషి, మధుబాల, దేవరాజ్ తదితరులు గూడేల పెద్దలుగా కనిపిస్తారు. బ్రహ్మానందం చిన్న పాత్రలోనే కనిపిస్తారు. సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. ఛాయాగ్రాహకుడు షెల్డన్ చౌ విజువల్స్ మెప్పిస్తాయి. సింహభాగం సినిమాని న్యూజిలాండ్‌లో సహజమైన లొకేషన్లలో తీశారు. స్టీఫెన్ దేవస్సీ స్వరపరిచిన పాటలు మెప్పిస్తాయి. పాటల్లోనూ సాహిత్యం బాగుంది. నిర్మాణం ఉన్నతంగా ఉంది. దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ భక్తి ప్రధానమైన ఈ కథని చెప్పడంలో స్పష్టత ప్రదర్శించాడు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463